# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 18, మే 2025 16 పేజీలు




## మావోయిస్టుల కోటకు బీటలు..

2 లో..

### ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్టు

### ఎస్పీ సమక్షంలో 8 మంది మావోయిస్టు సభ్యుల లొంగుబాటు

### భారీగా ఆయుధాలు స్వాధీనం

ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త : తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దులు కర్రెగుటలలో జరుగుతున్న క్యాబింగ్ తో మావోయిస్టులు ఆత్మరక్షణలో పడ్డారనీ తెలుస్తోంది. ఈ క్రమంలోములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి నిషేధిత సిపిఐ మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తలిగింది. చత్తీస్‌గఢ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు పోలీస్ స్టేషన్ పరిధుల్లో గల కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మావోయిస్టులను అరెస్టు చేశారు.కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం గొత్తి కోయ గూడెంలో అరెస్ట్ అయిన మావోయిస్టుల సంఖ్యతో కలిపి మొత్తం 20 మందికి చేరింది.





## కొండాక అండ ఎవరు?

2 లో..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనూహ్యంగా బీసీ కోటాలో మంత్రి పదవి దక్కించుకున్న కొండా సురేఖ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల కాలంలోనే అనేక వివాదాల్లో చిక్కుకుంటుంది. అయితే చిక్కుల్లో పడ్డ ప్రతిసారి ఆమెకు మద్దతుగా అధికార పార్టీ నాయకులు ఒక్కరు కూడా ప్రెస్ మీట్ పెట్టి ఖండించకపోవడం ఒక ఎత్తు అయితే ప్రతి వివాదంలో ఆమె లేదా ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్వయంగా రంగంలోకి దిగి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కౌంటర్ ఇస్తే తప్ప మిగతా నాయకులు కాని మంత్రివర్గ సహచరులు కానీ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



స్వయం కృపారాదమా?

పొమ్మనలేక పొగ పెడుతున్నారా?

బీసీ మంత్రిని కావాలనే టార్గెట్ చేస్తున్నారా?

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా..!

2 లో..

- జంపన్నవాగును గుల్లచేస్తున్న ఇసుకతవ్వకాలు
- పట్టించుకోని మైనింగు అధికారులు
- చూసిచూడనట్లుగా చూస్తున్న రెవిన్యూ అధికారులు

తాడ్వాయి, ప్రభాతవార్త మే 17 : మేడారం సమీపంలోని జంపన్న వాగులో ఇసుక నిల్వలపై కొందరు వ్యక్తులు కన్నేశారు. యదేశ్చగా ఇసుకరవాణా చేస్తున్నారు. మిషన్లతొ తవ్వకాలు చేస్తున్నారు మిషన్లతో తవ్విలారీల్లో పోస్తూ తరలిస్తున్నారు. అక్రమ ఇసుక తరలింపుకు అడ్డూ అదుపులేకుండా పోయిందనే ఆరోపనలు వస్తున్నాయి.





16లో..

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి..

సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించడం సంతోషకరం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు




అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు

జాడి సూర్య ప్రకాశ్
సర్కిల్ ఇన్‌స్పెక్టర్, గూడూరు
మహబూబాబాద్ జిల్లా



బి. రవికుమార్
సబ్ ఇన్‌స్పెక్టర్, గంగారం
మహబూబాబాద్ జిల్లా

# మావోయిస్టుల కోటకు బీటలు...

### ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్టు.

### ఎస్పీ సమక్షంలో 8 మంది మావోయిస్టు సభ్యుల లొంగుబాటు.

### భారీగా ఆయుధాలు స్వాధీనం.

**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త :** తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దులు కర్రెగుటలలో జరుగుతున్న క్యాబింగ్ తో మావోయిస్టులు ఆత్మరక్షణలో పడ్డారనీ తెలుస్తోంది. ఈ క్రమంలోములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి నిషేధిత సిపిఐ మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తలిగింది. చత్తీస్గఢ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు పోలీస్ స్టేషన్ పరిధుల్లో గల కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మావోయిస్టులను అరెస్టు చేశారు.కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం గొత్తి కోయ గూడెంలో అరెస్ట్ అయిన మావోయిస్టుల సంఖ్యతో కలిపి మొత్తం 20 మంది కి చేరింది.ఈ ఆపరేషన్‌లో ఐఎన్ ఎస్ ఏ ఎస్, ఎస్ఎల్ఆర్ 303 వంటి ఆయుధాలు, గ్రెనేడ్లు, బుల్లెట్లు, కమ్యూనికేషన్ పరికరాలు, డిజిటల్ డేటా సామాగ్రినీ పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు.మావోయిస్టులు అటవీప్రాంతంలో ఐఈడీలు అమర్చి ప్రజలను అడ్డుకునే ప్రయత్నాలు చేయడంపై పోలీసుల నిఘా పెంచి, సీఆర్పీఎఫ్, ఛత్తీస్గఢ్ పోలీసులతో కలిసి నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టులు చిన్న చిన్న గ్రూపులుగా విడిపోయరనే సమాచారం ఆధారంగా మూడు విడతలుగా మావోయిస్టులను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.అరెస్టులలో భాగంగా 16 మే న వెంకటాపురం వద్ద 6 మంది మావోయిస్టులు అరెస్ట్ కాగా 17 మే ఉదయం వాజేడు మురుమూరు అటవీ ప్రాంతంలో 7 మంది మావోయిస్టులు అరెస్ట్,17 మే ఉదయం కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం గొత్తి కోయగూడెం గ్రామ సమీపంలో 7 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.16వ తేదీ వెంకటాపురం పిఎస్ పరిధి పాలెం ప్రాజెక్టు వద్ద అరెస్ట్ అయిన 6గురి వివరములు...కుంజం.లక్క, మారిగల.సుమతి, మడకం.కోసి, పోడియం.జోగి, మడవి.సీమ, ముసాకి.రంజు..17వ తేదీ ఉదయం వాజేడు పిఎస్ పరిధి మురుమూరు వద్ద అరెస్టు అయిన ఏడుగురి నిషేధిత మావోయిస్టుల వివరములు...కట్టం భీం, సోడి ఉంగి, వంజం ఓకే, హేమల సుక్కి, కుంజం ఉంగా, మడకం మాసే, పూణెం భీమే...17వ తేదీ ఉదయం కన్నాయిగూడెం పిఎస్ పరిధి గుట్టల గంగారం గొత్తి కోయగూడెం గ్రామ సమీపంలో అరెస్ట్ అయిన నిషేధిత మావోయిస్టుల వివరములు...కట్టం జోగ, పూణెం భీమే, నుప గంగి, హేమల సన్నీ,ఊకె మాస, పోడియం లక్క, ఉండం సోమడు ఉన్నట్టు పోలీస్ వర్గాల పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.అరెస్ట్ అయిన మావోయిస్టులు 20 మందిలో డివిజన్ కమిటీ సభ్యుడు (డివిసి) 1, ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం) 5, పార్టీ సభ్యులు (పిఎం)14 ఉన్నారు అని,వీరంతా గతంలో పలు తీవ్రమైన నేరాల్లో



పాల్గొన్నట్లు వెల్లడించారు.ముఖ్యంగా 2017 నుంచి 2024 వరకు జరిగిన పలువురు పోలీసులపై అంబుష్ దాడులు, ఐఈడి పేలుళ్ళు, ఆయుధాల దోపిడీలు వంటి క్రిమినల్ ఘటనల్లో వీరి ప్రమేయం ఉన్నట్టు తెలిపారు. వీరి వద్దనుండి స్వాధీనం చేసుకున్న ఐఎన్ఎస్ఏఎస్ రైఫిళ్లు - 3, ఎస్ఎల్ఆర్ -4, 303 రైఫిల్ -1,ఇతర ఆయుధాలు - 4,గ్రెనేడ్లు - 2, లైవ్ బుల్లెట్లు - 180కి పైగా వాకీటాకీలు, రేడియోలు, పెన్ డ్రైవులు, మెమరీ కార్డులు, మావోయిస్టు భావజాలం సాహిత్యం, 58,155 నగదు స్వాధీనం చేసుకున్నారు.ములుగు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు నాయకులు, సభ్యులు ప్రభుత్వ సరెండర్ పాలసీని వినియోగించుకుని సమాజంలోకి వచ్చి శాంతియుత జీవితం గడపాలి అన్నారు. ప్రజలు మావోయిస్టులకు సహకరించకూడదని, సహాయం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.8 మంది మావోయిస్టు సభ్యుల లొంగుబాటు....ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న 8 మంది సభ్యులు శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ సమక్షంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" అనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రభావితమై మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న 8 మంది సభ్యులు హింస మార్గాన్ని వీడి ప్రశాంత జీవితం వైపు అడుగులు వేశారు అని,వీరికి ప్రభుత్వం పునరావాసం, వైద్యం, ఆర్థిక సాయం వంటి సహాయాలు అందిస్తామని అన్నారు.లొంగిపోయిన వారిలో...మడకెం ఐతా !! ఉద్ధంసింగ్ - డివిజనల్ కమిటీ సభ్యుడు,తాము సన్నీ - పార్టీ సభ్యురాలు,కోవాసి దేవి !! సుమిత్ర - హెడ్ క్వార్టర్ కంపెనీ, ఓయం దేవి - పార్టీ సభ్యురాలు,సోడి ఐతే !! సంగీత - పార్టీ సభ్యురాలు, మడకెం కోసి - పార్టీ సభ్యురాలు,ముచ్చకి భామన్ - మిలీషియా సభ్యుడు,మడకెం ఐతే - పార్టీ సభ్యురాలు ఉన్నారు. వీరు మావోయిస్టు పార్టీ అగ్ర నేతల ఆదేశాల మేరకు చత్తీస్గడ్ రాష్ట్రంలో అనేక నేరపూరిత సంఘటనలలో పాల్గొన్నారు.పునరావాస పథకంలో భాగంగా వీరికి లొంగుబాటులో 24 గంటలలోపు రివార్డు నగదు పంపిణీ,వైద్య చికిత్స,పునరావాసానికి ప్రభుత్వ సహాయం,ఇతర అవసరాలకై శాశ్వత మార్గదర్శనం, లొంగుబాటు చేసిన మావోయిస్టు సభ్యులకు తక్షణ సహాయంగా రూ.25,000 చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు.

# యథేచ్చగా ఇసుక అక్రమ రవాణా..!

### జంపన్నవాగును గుల్లచేస్తున్న ఇసుకతవ్వకాలు

### పట్టించుకోని మైనింగు అధికారులు

### చూసిచూడనట్లుగా చూస్తున్న రెవిన్యూ అధికారులు

### ప్రభుత్వ ఆధాయానికి గండికొడుతున్న దళారులు

**తాడ్వాయి, ప్రభాతవార్త మే 17** మేడారం సమీపంలోని జంపన్న వాగులో ఇసుక నిల్వలపై కొందరు వ్యక్తులు కన్నేశారు. యదేశ్చగా ఇసుకరవాణా చేస్తున్నారు. మిషన్లతో తవ్వకాలు చేస్తున్నారు మిషన్లతో తవ్విలారీల్లో పోస్తూ తరలిస్తున్నారు. అక్రమ ఇసుక తరలింపుకు అడ్డూ అదుపులేకుండా పోయిందనే ఆరోపనలు వస్తున్నాయి. ఇంతజరుగుతున్నా అధికారులు పట్టింపే లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. జంపన్నవాగులో నుంచి తవ్వి ట్రాక్టర్లలో పోస్తే అవి ఒడ్డున పోస్తున్నాయి. బహిరంగంగానే ఇసుక అక్రమరవాణా చేస్తున్నారు. జంపన్నవాగులో కోత్తూరు కాజువేకు సమీపంలో ఈవ్యవహారం నడుస్తుంది. లక్షలాదిరూపాయల ఇసుకనిల్వలను తరలిస్తున్నారు. బహిరంగంగా సాగుతుంటె మైనింగు అధికారులు గాని రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి .ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తున్నారు. అనుమతుల రోజులు ముగిసినప్పటికి ఇసుకసవాణా జరుగడం లో అంతర్యం ఏమిటో? అనేదే ప్రశ్నార్థకంగా మారిందంటున్నారు. ఇసుకరవానా చేస్తుండటాన్ని రెవిన్యూ అధికారులు పట్టించుకోక పోవడం, చూస్తూ చూడకుండా ఉండటం పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి ఇసుకతరలిస్తుంటె మైనింగు అధికారులు గాని ఎంఐ అదికారులు దృష్టిపెట్టక పోవడం ఏమిటి? అని పలుగ్రామాల ప్రజలు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు చెట్టుపేరు చెప్పికాయలు అమ్ము కుంటున్న చందంగా ఇసుకరవాణా చేస్తున్నారనేది విమర్శలకు దారితీస్తున్నది. జంపన్నవాగులో ఇసుకతవ్వకాలతో గుంతలు పడుతున్నా యి, అం తేకాకుండా భూగర్భజలాలు అంతరించి పోయెప్రమాదం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి జంపన్నవాగూలో ఇసుక రవాణాకి అడ్డుకట్టవేయక పోతె అక్రమ ఇసుకరవాణా పెరిగే అవకాశం ఉం దంటున్నారు. అటు రెవిన్యూ అదికారులు, ఇటు ఎం ఐ అధికారులు జంపన్నవాగును సందర్శించి పరశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ ఇసుకరవాణాపై జిల్లాకలెక్టర్ దృష్టిపెట్టాలని మండలప్రజలు కోరుతున్నారు.

# విద్యతోనే సమాజంలో అసమానతలను తగ్గించే అవకాశం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మే 17, ప్రభాత వార్త :**

చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచి పోతుందని, విద్యార్థులు బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు శ్రీ మిత్ర ఫౌండేషన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు లక్షల విలువైన ప్రోత్సాహక నగదు, ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్!!ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు మన భవిష్యత్తు పౌరులు మాత్రమే కాక, దేశ అభివృద్ధికి పాలకులు కావాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని అవకాశాల్లో ముందంజలో ఉండాలని, ఇలాంటి ప్రోత్సాహకాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.మనం ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, మనం చేసే శ్రమతో మన పరిస్థితులను మార్చుకోవచ్చుని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తగ్గించేందుకు విద్య ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వృద్దులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్ లు, సామినేని ఫౌండేషన్ ఆథ్వర్యంలో విద్యార్థలకు ల్యాప్ టాఫ్ లు కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, శ్రీ మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగేందర్, నాగసాయి గ్యాస్ నగేష్, ఎన్ఆర్ఐ బాధ్యులు బయ్యన్న బాబు, బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమార్తి రంగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# తెలంగాణకు ముక్తేశ్వర స్వామి ఆశీస్సులు

### రాష్ట ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**కాళేశ్వరం, మే 17, ప్రభాతవార్త :** సరస్వతి పుష్కరాలు గోదావరి, ప్రాణహిత అలాగే సరస్వతి అంతర్వాహిని మూడు నదుల సంగమం 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటి పుష్కరాలు కాళేశ్వరంలో అద్భుతంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క తెలిపారు.సరస్వతి పుష్కరాల్లో భాగంగా శనివారం ఉదయం సరస్వతి ఘాట్ లో సోదరుడు మల్లు ప్రసాద్ తో కలిసి పెద్దలకు పిండప్రదానం నిర్వహించారు.అనంతరం సరస్వతి పుష్కర ఘాట్ లో స్నానమాచరించి కాళేశ్వర శివాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, శాసన సభ్యులు మక్కన్ సింగ్, గండ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు బాగా చేశారని తెలిపారు. ప్రతి రోజు లక్షలాది మంది భక్తులు వచ్చి ఈ పవిత్రమైన పుష్కర స్నానాల ను ఆచరిస్తూ, సరస్వతి అమ్మవారిని దర్శించుకుని కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరాలకు లక్షలల్లో భక్తులు కాళేశ్వరం వచ్చి పవిత్రమైనటువంటి స్నానం చేస్తున్నారని అన్నారు. సరస్వతి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న వారికి సర్వ విజయాలు సాధిస్తారనే నమ్మకంతో పాటు చేసిన తప్పులు, పొరపాట్లు, పాపాలన్నీ తొలగిపోతాయని, మంచి మనసు తో అమ్మవారిని కోరుకుంటే అన్ని సవ్యం గా, సక్రమంగా జరుగుతాయని నమ్మకం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి రోజు వచ్చి పుష్క రాల కార్యక్రమాన్ని ప్రారంభిం చారని తెలిపారు. మంథని శాసన సభ్య లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షి స్తు న్నారని తెలిపారు. తాను రెండో రోజు సరస్వతి అమ్మవారిని దర్శనం చేసుకున్నా నని, అమ్మవారిని ముక్తీశ్వర స్వామిని కోరుకొన్నది ఒకటే తెలంగాణ రాష్టం సుభిక్షంగా ఉండాలని, నదులు సక్రమంగా పారుతూ పాడి పంటల తో తెలంగాణ ప్రభుత్వం విరాజిల్లాలని ఆర్థికంగా, రాజకీ యంగా, సామాజికంగా మన రాష్టం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని ఈ పవిత్ర పుష్కరాలు సందర్భంగా అమ్మవారిని కోరుకుంటు న్నానని తెలిపారు.

# కొండాకు అండ ఎవరు?

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనూహ్యంగా బీసీ కోటాలో మంత్రి పదవి దక్కించుకున్న కొండా సురేఖ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల కాలంలోనే అనేక వివాదాల్లో చిక్కుకుంటుంది. అయితే చిక్కుల్లో పడ్డ ప్రతిసారి ఆమెకు మద్దతుగా అధికార పార్టీ నాయకులు ఒక్కరు కూడా ప్రెస్ మీట్ పెట్టి ఖండించకపోవడం ఒక ఎత్తు అయితే ప్రతి వివాదంలో ఆమె లేదా ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్వయంగా రంగంలోకి దిగి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కౌంటర్ ఇస్తే తప్ప మిగతా నాయకులు కాని మంత్రివర్గ సహచరులు కానీ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్వయం కృపరాధమా? పొమ్మనలేక పొగ పెడుతున్నారా. ప్రధానంగా కేటీఆర్ విషయంలో జరిగిన వివాదంలో కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా వ్యాఖ్యలు చేసి కోర్టు మెట్ల వరకు వెళ్లారు.. ఇంకా ఆ వివాదం కొనసాగుతూనే ఉంది. ఆ విషయం జరిగిన తర్వాత మంత్రివర్గం నుండి కొండా సురేఖను తప్పిస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్‌గా మారాయి. అప్పుడు కూడా అధికార పార్టీ నాయకులు గాని ఆమెకు మద్దతుగా బీసీ నాయకులు గానీ అండగా లేకపోవడం ఆమె వెనుక ఏదో జరుగుతుందని గుస గుస లు వినిపించాయి. తాజా వివాదంలో కూడా ఆమె ఒంటరే!గత గురువారం వరంగల్లో జరిగిన ఒక సమావేశంలో ఆమె మాట్లాడిన మాటలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. మంత్రులు డబ్బులు తీసుకుని ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఇప్పుడున్న మంత్రులపై తాను ఆ కామెంట్లు చేయలేదని గత ప్రభుత్వ మంత్రుల పైన విమర్శలు చేశానని వారు మాత్రమే కమిషన్లు తీసుకుని ఫైళ్ళపై సంతకాలు చేశారని తన మాటల్ని సోషల్ మీడియా ఎడిట్ చేసి సోషల్ మీడియా లో పెట్టారని వారిపై తాను సై సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేస్తానని ఆమె స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి వివరణ స్థాయికి వెళ్ళింది.. అయినా ఇప్పటివరకు అధికార పార్టీ నాయకులు గానీ తోటి మంత్రులు గాని ఆమెకు మద్దతుగా ఎవరూ మాట్లాడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది..

## రాహుల్ గాంధీకి సంఘీభావంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

*పర్వతగిరి, మే 17, ప్రభాతవార్త*

జాతీయ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జ్ కృష్ణ అల్లవారు మరియు జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండల



కేంద్రంలో రాహుల్ గాంధీని దుర్భంగాలో బీహార్ పోలీసులు అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను కలువకుండా మరియు నిర్బంధల మధ్య తన కార్యక్రమాలు చేసుకోవాలని ఒక నియంతృత పాలన సాధిస్తూ అక్రమ కేసు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న మోడీ మరియు నితీష్ కుమార్‌లకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీకి సంఘీభావంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి, ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేయాలని మతతత్వ బిజెపి పార్టీకి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని దానికి ఈ కేసులు ఎఫ్ఐఆర్‌లు స్పష్టమైన సంకేతమని యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రాజేష్, వెంకన్న, శ్రావణ్, రంజిత్, దేవేందర్, రాములు, రాజు పాల్గొన్నారు.

## నిల్వ ఉంచిన పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

రెస్టారెంట్, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో నిల్వ ఉంచిన పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ హెచ్చరించారు. ఆయన ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది శనివారం కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు టిఫిన్ సెంటర్లు లలో తనిఖీ చేపట్టారు. పలు హోటళ్లు లో నిల్వ ఉంచిన ఆహారపదార్థాలు స్వాధీనం చేసుకున్నారు . రెస్టారెంట్లు, బేకరీలు టిఫిన్ సెంటర్లు లలో సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని రూ 23వేల జరిమానాలు విధించారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ సంచులు వాడొద్దని బట్ట సంచులు వాడాలని సూచించారు . ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది , రాజు, జవాన్ రమేష్, రాజేష్ లు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కొమిరెడ్డి దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో కొమిరెడ్డి దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అరుదైన దంపతులు కొమిరెడ్డి దంపతులని కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఈ దంపతుల కాంస్య విగ్రహాలను కోరుట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలన్నారు. వారి విగ్రహాల ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. ఇట్టి విగ్రహాల ఏర్పాటుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి సముచితమైన స్థలం చూడాలని విగ్రహాల తయారీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభించే విధంగా అట్టి కమిటీ బాధ్యతలు తీసుకోవాలన్నారు.

## శిక్షణ పొందిన కూలీలకు సర్టిఫికెట్ల ప్రధానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న కూలీలకు ఉన్నతి ప్రాజెక్టు ద్వారా ఆర్ఎస్ఈటిఐ కరీంనగర్ ఆధ్వర్యంలో ఫాస్ట్ ఫుడ్ శిక్షణ కార్యక్రమం 6 రోజుల పాటు నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకొన్న కూలీలకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జేడీఎం ఈజీఎంఎం డి.జయ భారతి, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ సంపత్, ఏపీవో మమత, ఏపిఎం శంకరయ్య, ఆర్ఎస్ఈటిఐ ట్రైనర్ స్వప్న, ఈజీఎంఎం కోఆర్డినేటర్స్ భూమేష్, అపర్ణ, జెఆర్పి ఈజీఎంఎం రమేష్, కోరుట్ల, మేడిపల్లి, రాయికల్, కథలాపూర్ మండలాల కూలీలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

కోరుట్ల మండలంలోని సంగెం గ్రామ గీత కార్మిక సహకార సంఘం ముందు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి భూమి పూజ శనివారం చేపట్టారు. ఈ భూమి పూజను గీతా కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు మండల్ గీతా కార్మిక నాయకులు, సంగెం గ్రామానికి చెందిన గీతా కార్మిక అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లతోపాటు కుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో గీత కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, గొల్లపల్లి రామ గౌడ్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాయన శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగునూరి గంగాధర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాజనర్సయ్య గౌడ్, గ్రామ గీతా కార్మిక సంఘం అధ్యక్షులు సుదవేణి భూమయ్య గౌడ్, పల్లె ప్రకాష్ గౌడ్, ముంజ లింగముగౌడ్, పోతుగంటి వెంక గౌడ్, పెద్ద లింగముగౌడ్, మంగ లింగాగౌడ్, రంగు గణేష్ గౌడ్, ముంజ రాజగౌడ్, సుధా వేణి మహేష్ గౌడ్, రంగు శంకర్ గౌడ్, కుంట నాగరాజుగౌడ్, ముంజ ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

మండలంలోని రాములుతండాలో బానోతు రాజేందర్‌కు చెందిన పాడిగేదె విద్యుద్ఘాతానికి గురై మృతిచెందింది. ఈనెల 16 రాత్రి సంభవించిన గాలివానకు విద్యుత్‌లైన్ వైరు తెగిపడగా ఆ ప్రాంతంలో మేతకు వెళ్లిన పాడిగేదె విద్యుత్ తీగకు తగిలి విద్యుద్ఘాతానికి గురైందని, ఈ సంఘటనలో గేదె అక్కడికక్కడే మృతి చెందిందని తండావాసులు తెలిపారు. మృతి చెందిన పాడిగేదె విలువ రూ.90 వేలు ఉంటుందన్నారు.

## జూనియర్ కాలేజీని సందర్శించిన జిల్లా అధికారి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా కళాశాల విద్యకోసం ఎదురుచూస్తున్న మండలాల ప్రజలకు ఊరట నిచ్చే విధంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో శనివారం మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులను పరిసరాలను జిల్లా అధికారి నారాయణ శనివారం పరిశీలించారు. ఈ విద్యా సంవత్సర నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం తరగతులను ప్రారంభించడానికి కావలసిన మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సహకారంతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపెల్లి మండలాల మార్కెట్ కమిటీ చెర్మన్ మాదం వినోద్, అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపెల్లి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మండల ఉపాధ్యక్షులు మార్గం నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు బలగం రాజేష్, మార్గం నవీన్, గంగశేకర్, రాజు, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఘణనీయంగా వార్షికోత్సవం

*సంగెం, మే 17, ప్రభాతవార్త*

గ్రామానికి శక్తి పీఠాలైన గ్రామ దేవతలు ప్రజలకు ముఖ్యం ముందుగా గ్రామాన్ని అష్టదిగ్బంధనం నుండి కాపాడే సకల సంపద అష్ట ఐశ్వార్యాలు కలిగించేది మొదటి దేవతామూర్తులైన భూలక్ష్మి శ్రీలక్ష్మి, బొడ్రాయి(గ్రామదేవత) రెండవ దేవతైన గ్రామ ప్రజలను ఆయురారోగ్యాలతో కాపాడే పోచమ్మతల్లిని ఈ గ్రామ దేవతలను పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిలుపుకొని నియమ నిష్టలతో పూజిస్తారు. ఈ నేపథ్యంతోనే సంగెం మండల తీగరాజుపల్లి గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం నూతనంగా పోచమ్మ, బొడ్రాయి దేవతలను ప్రతిష్టాపన చేసిన నేపథ్యంలో తీగరాజుపల్లి గ్రామంలో శనివారం రోజున మూడవ వార్షికోత్సవాన్ని అత్యంత ఉత్సాహంతో ఘణనీయంగా జరుపుకున్నారు. వేద బ్రాహ్మణోత్తములైన స్థానిక గ్రామంలోని హనుమాన్ శివాలయాల ప్రధాన అర్చకులు రవీందర్‌శర్మ, కే.సత్యనారాయణశర్మల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు నూతన వస్త్రాలంకరణ గావించి వేదమంత్రాలతో అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. వేదపండితులు మంత్రోశ్చరణలు చేస్తున్న తరుణంలో భక్తులు భక్తిపరవశ్యంతో నిమగ్నమై తన్మయం చెందారు. అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి వారిని ఆశీర్వదించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక వెంకటేశ్వరరైస్ మిల్ యజమాని గుండా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ తాజాసర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, స్థానిక మాజీ ఎంపిటిసి రంగరాజునర్సింహస్వామి మాట్లాడుతూ వార్షికోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం గ్రామ దేవతలైన బొడ్రాయి, పోచమ్మల వార్షికోత్సవాలు ఘననీయంగా జరుపుకోవాలని అందుకు భక్తులు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాపులకనపర్తి సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, స్థానిక మాజీ సర్పంచ్‌లు రంగరాజు నాగమణి, మైనాల చంద్రయ్య, విద్యుత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల కుమార్, సంగెం మండల కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు నాంపెల్లి రాంబాబు, స్థానిక మాజీ ఉపసర్పంచ్ సోలగూడి రఘు, స్థానిక నాయకులు, రంగరాజు శ్యామ్‌సుందర్, రంగరాజు సుభాష్‌చంద్ర, ఇటుకాల వీరయ్య, ఇటుకాల సుమన్, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు కందికొండ వెంకన్న, ఉపాధ్యక్షులు ఇటుకాల రాములు, సోలగూడి ప్రవీణ్, గుండా అభిలాష్, కరుజుగుత్త గోపాల్, ఇటుకాల రవీందర్, మైనాల రవీందర్, కరుగుత్త రాంబాబు, మాజీ వార్డు మెంబర్లు రంగరాజు అశోక్, తౌటం శ్రీదేవి, మైనాల స్వర్ణలత, యూత్ నాయకులు సోలగూడి ప్రమోద్, స్థానిక డీలర్ బత్తుల నవీన్, నాయకులు కరుజుగుత్త పరమేష్, ముత్యాల ఉప్పుల స్వామి, తదితర మహిళా నాయకురాల్లు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








## ఉపముఖ్యమంత్రిని కలిసిన దండు రమేష్

*మల్హర్ రావు, మే 17, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మొదటి సారిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరాస్వతి పుష్కరాలు రెండవ రోజున ముఖ్య అతిథిగాకుటుంభ సమేతంగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క మల్లు ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో పుష్కర ఘాట్ లో జిల్లా కాంగ్రేస్ పార్టీ (దళిత విభాగం)పక్షాన శాలువాతో జిల్లా దళిత విభాగం అధ్యక్షుడు దండు రమేష్ ఘనంగా సన్మానించడం జరిగింది.

## అంతరాయం లేకుండా పునరుద్ధరణ చర్యలు

*కాళేశ్వరం, మే 17, ప్రభాతవార్త*



శుక్రవారంరాత్రి కురిసిన అకాల వర్షం నేపథ్యంలో ఏర్పడిన పరిస్థితులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మరియు ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షి ంచారు. రాత్రి నుండే ఇద్దరూ సరస్వతి ఘాట్, టెంట్ సిటీ, స్టాల్స్ వంటి ముఖ్యమైన ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షి ంచారు. వర్షం కారణంగా విద్యుత్తులో తాత్కాలిక అంతరాయం ఏర్పడిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టి మళ్లీ విద్యుత్ సరఫరా కొనసాగించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు అవసరమైన సహాయ చర్యలు అందిస్తున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ సంబంధిత సిబ్బందికి సూచనలు, మార్గదర్శకాలు అందజేస్తున్నారు.

## దినకర్మలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

*మహాముత్తారం, మే 17, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండ్నల బోర్ల గూడెం గ్రామానికి చెందిన కోడారి పోసక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం వారి దినకర్మలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, మండల మహిళా అధ్యక్షురాలు ధరం సోత్ సుజాత, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, నాయకులు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్, విన్నపురెడ్డి సాంబశివారెడ్డి, పర్ష వేణి సమ్మయ్య, అంతటి రవి, సంపత్, గుండాల మహేందర్, పులియాల సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ల వేతనాలు విడుదల చేయాలి

**డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**

**చిలువేరు అశోక్, ఐత తిరుపతి**

*మహముత్తారం, మే 17, ప్రభాతవార్త*



జయశంకర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్ల వేతనాలు విడుదల చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చిలువేరు అశోక్, ఐత తిరుపతిలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ల (స్వచ్ఛ కార్మికులు) ను నియమించిందని, కానీ అకాడమిక్ సంవత్సరం పూర్తి అయినప్పటికీ వారికి ఇప్పటికీ మూడు నెలల వేతనాలు మాత్రమే విడుదల అయ్యాయని పేర్కొన్నారు. ఇంకా ఏడు నెలల వేతనాలు విడుదల కావలసి ఉందని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ గౌరవ వేతనంతో పనిచేస్తూ పాఠశాలలను శుభ్రం చేస్తున్నారని, అలాంటి వారికి ప్రతి నెల నెల వారి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పాల్వంచలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేయించండి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రి భట్టి కి కాంగ్రెస్ వినతి**

*పాల్వంచ, మే 17 - ప్రభాతవార్త:*

విద్యుత్ కేంద్రం నెలకొల్పడానికి అన్నీ వనరులు ఉన్న పాల్వంచ పట్టణంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేయించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీళీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖాల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కోరారు. శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి పాల్వంచ పర్యటనకు వచ్చిన మల్లు భట్టి విక్రమార్క ను పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా కొత్వాల మాట్లాడుతూ గత 60 సం"రాలుగా రీగిశిళీ ధర్మల్ పవర్ స్టేషన్ తి, తీ, ది యూనిట్లుగా కొనసాగేయని, కేంద్ర పర్యావరణ శాఖ తి యూనిట్ ను కూల్చివేశారన్నారు. అట్టి యూనిట్ ను వేరే ప్రాంతానికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పాల్వంచలో తిరిగి యూనిట్ ను నెలకొల్పటానికి నీరు, బొగ్గు, స్థలం వంటి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. తక్కువ రవాణా సౌకర్యం ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. వేరే ప్రాంతానికి కర్మాగారం పంపటం వలన వేలాది మందికి ఉపాది అవకాశాలు కోల్పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి అయినా విద్యుత్ కేంద్రం పాల్వంచలో నెలకొల్పుతారనే ఆశతో యువత వుందనీ, పాల్వంచలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని నెలకొలిపి, ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కొత్వాల అన్నారు. మంత్రులు భట్టి, తుమ్మల, ఎంపీ రామసహాయంలకు స్వాగతం పలికిన నేతలు పాల్వంచ పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, ళీశి రోహిత్ రాజు లకు కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, కనగాల నారాయణ, సాదంరామకృష్ణ, వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటా చారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపా శ్రీను, పులి సత్యనారాయణ, మాలోత్ కోఠి నాయక్, ఉండేటి ధనయ్య, గి. రమేష్, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డి, ళీరీ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ళీరీ భాషా తదితరులు పాల్గొన్నారు.



## కనీస ప్రమాణాలు పాటించని హోటళ్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

*కాటారం, మే 17, ప్రభాతవార్త*



కనీస ప్రమాణాలు పాటించని హోటల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్పూరి శ్రీకాంత్ శనివారం ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..జిల్లాలో కనీస ప్రమాణాలు పాటించని హోటల్ పై పర్యవేక్షణ సన్నగిల్లిందని, జిల్లాలో అనుమతులు లేకుండా అనుమతులు ఉండి కనీస మోలిక వసతులు కల్పించకుండా ధనార్జనే ధ్యేయంగా కనీస ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యాల భవిష్యత్తును పక్కకు పెట్టి స్వలాభాల కోసం హోటల్స్ ని నడిపిస్తుంటే కనీస పర్యవేక్షణ సన్నగిల్లిందని అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని స్థానిక శ్రీ లక్ష్మీ ్మ దాబాలో నాణ్యతలేని బిరియానినీ పెట్టారని, అంతేకాక ఇదేంటని అడిగినా బిల్లు చెల్లించాల్సిందే అని పురమాయించారని అన్నారు. భోజనం ఎట్లున్న డబ్బులు మాత్రం చెల్లించాల్సిందే అనే విధంగా హోటల్లో వ్యవహార శైలి ఉందని, ఆ హోటల్ పై తక్షణమే జిల్లా ఆహార భద్రతాధికారి రోహిత్ కి వీడియో రూపంలో సమాచారం అందించడంతో, సదరు అధికారి తక్షణమే స్పందించి రాత్రి తనిఖీలు చేసి కస్టమర్ కి అందించిన బిరియాని సేకరించి తీసుకెళ్ళమని ఆ హోటల్ పై చర్యలు తీసుకుంటామని చెప్పారని కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పలేదని అన్నారు. వారి స్పందనను ఆహ్వానిస్తూ తక్షణమే శ్రీ లక్ష్మీ ్మ దాబాపై పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపి హోటల్ ని సీజ్ చేయాలని, కనీస ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న హోటల్ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్యాల భవిష్యత్తును పట్టించుకోకుండా కనీస మోలిక వసతులు కల్పించకుండా నిబంధనలను పక్కకు తోసి నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న ఆ యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకొని, జిల్లా వ్యాప్తంగా హోటల్స్ పై సమగ్ర విచారణ తో కూడిన పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఏవైతే ధనార్జన ధ్యేయంగా నడుస్తున్న హోటల్స్ ఉన్నాయో వాటిని సీజ్ చేసి ప్రజలకు ఆ శాఖపై నమ్మకం కలిగే విధంగా చర్యలు తీసుకొని, నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా కనీస మోలిక వసతులు కల్పిస్తూ నిబంధనలను ఉల్లంఘించకుండా సరిగ్గా నడిపించడం కోసం జిల్లా ఆహార భద్రత అధికార యంత్రాంగం పనిచేయాలని ఆయన కోరారు.లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఇక్కడ అన్ని వనరులు ఉన్నాయి అభివృద్ధికి సహకరించండి

*పాల్వంచ, మే 17 - ప్రభాతవార్త:*

ఇది గిరిజన జిల్లా, ఇక్కడ అన్ని రకాల వనరులు ఉన్నాయి, ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించి అభివృద్ధికి సహకరించాలని శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా ఐడిఓసిలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ ఏ మాట్లాడారు. గిరిజన జిల్లా కొత్తగూడెంలో నదీ జలాలలో పాటు, బొగ్గుగనులు, ఇతర వనరులు పుష్కలంగా ఉన్నాయని, వీటిని ఆధారంగా చేసుకుని జిల్లా సమగ్రాభివృద్ధికి సహకరించాలన్నారు. గోదావరి నదీ జలాలను మళ్లించేందుకు చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరాకు నీరదించాలని కోరారు. కొత్తగూడెం కేంద్రంలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఎండిసికి ఉత్పత్తి ఆగి చివరి దశకు చేరుకుందని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి దాని పునర్జీవానికి సహకారం అందించాలని, ఎన్ఎండిసికి చెందిన 500 ఎకరాల భూమి ఉందని, ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. దీనితో మరింత అభివృద్ధిచేసేందుకు వీలుంటుందన్నారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైలు మార్గాన్ని పొడిగించాలని, తద్వారా రామాలయానికి వచ్చే భక్తులకు ప్రయాణ సదుపాయం ఏర్పడుతుందని, పాల్వంచకు చెందిన సర్వే నెంబర్లు 999,888 సమస్య పరిష్కరించాలని, అభివృద్ధికి అవి ఆటంకంగా మారాయని, తద్వారా రిజిష్టేషన్లు అవుతాయని, కొనేందుకు అమ్మేందుకు ఇబ్బంది ఉండదని, ప్రజలు సువులుగా కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ఆర్టిజెన్సీ, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాన్నారు. దీంతో స్పందించిన భట్టి 15 రోజుల్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్రి కేంద్రానికి సంబంధించి ఫీజిబులిటీ రిపోర్టుకు పంపామని మళ్లీ 15 రోజుల్లో వచ్చి ఇక్కడి ప్రజలకు శుభవార్త చెబుతామని బదులిచ్చారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను కూనంనేని సమక్షంలో పలువురు భట్టికి అందజేశారు.

# కామ్రేడ్ ఓంకార్ జీవిత చరిత్రను పాఠ్యాంశములలో చేర్చాలి

**ఎం సి పి ఐ ( యు ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి**

*మే 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మే 12, 2025 తేదీన మచ్చాపూర్ వద్ద ఎం సి పి ఐ (యు) నిర్మాత, అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ, స్తూపం పునర్ నిర్మాణ ప్రారంభ సభ విజయవంతమైందని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి స్థానిక హనుమకొండ ప్రెస్ క్లబ్ లో పత్రిక విలేకరుల సమావేశంలో అన్నారు. మచ్చపూర్ లో జరిగిన సభకు హాజరై ఉత్తేదికరమైన ఉపన్యాసాలు ఇచ్చిన కమ్యూనిస్టు నేతలకు, సామాజిక నేతలకు, కవులకు, కళాకారులకు, సభకు పెద్ద ఎత్తున కదిలి వచ్చిన ప్రజలకు, ఎం సి పి ఐ (యు) శ్రేణులకు ఈ కార్యక్రమం విజయవంతం కావడం కోసం ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించిన శ్రేయోభిలాషులందరికీ, ఈ కార్యక్రమంను తమ భుజ స్కందాలపై వేసుకొని విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి, వరంగల్ డివిజన్ నాయకత్వమునకు, ఎం సి పి ఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని గాధగోని రవి అన్నారు. మే 12, 2025 న ప్రారంభమై మే 12, 2026 వరకు సంవత్సరం పాటు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ, తదుపరి ప్రజాక్షేత్రంలోనూ ప్రజల పక్షాన నిలిచి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేయడమే కాకుండా, శాసనసభ సభ్యులుగా, చట్ట సభల కు వన్నె తెచ్చిన తీరు, నేటి తరానికి స్ఫూర్తి కలిగించే కార్యక్రమ. పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తాం అని గాధగోని రవి అన్నారు. ఏ లక్ష్యం కోసం అయితే తన జీవితాన్ని త్యాగం చేశారో ఆ లక్ష్యం నేటి తరానికి తెలియ చెప్పాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలకు ఉందని ఆ మేరకు వరంగల్ కార్పొరేషన్ లో కామ్రేడ్ ఓంకార్ శృతి వనం కోసం రెండు ఎకరాలు కేటాయించి వారి కాస్య విగ్రహాన్ని పెట్టాలని, వరంగల్ నర్సంపేట రహదారికి ఓంకార్ పేరు పెట్టాలని , నర్సంపేటలో స్మారక పార్క్ నిర్మాణం చేయాలని, నర్సంపేట మెడికల్ కాలేజీకి వల్లభనగర్ క్రీడా స్టేడియం నకు అమరదీవి కామ్రేడ్ ఓంకార్ పేరు పెట్టాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పోరాట యోధుడిగా అసెంబ్లీకి వన్నె తెచ్చిన నేతగా ఓంకార్ కాంస్య విగ్రహాన్ని పెట్టాలని, ఓంకార్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ను అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈ సమావేశానికి ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి , రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, మా సావిత్రి లు పాల్గొన్నారు.




# సరస్వతీ పుష్కరాలకు పెరిగిన రద్దీ

**కాళేశ్వరం కు మూడవరోజు శనివారం 15000 మంది ఆర్టీసీ ప్రయాణికులు**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*మే 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సరస్వతి పుష్కరాలకు శనివారం మూడవరోజు సాయంత్రం ఏడు గంటల వరకు 15,000 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఆర్టిసి వరంగల్ రీజియన్ మేనేజర్ డి విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. పుష్కర ప్రయాణికులు రోజురోజుకు పెరుగుతున్నారని మొదటి రోజు 6500 మంది రెండవ రోజు 10,000 మూడవరోజు 15000 ఇలా రోజురోజుకు పుష్కర ప్రయాణికులు పెరుగుతున్నారని అన్నారు. మూడవరోజు రాత్రి 7 గంటల వరకు వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపోల నుండి 230 బస్సుల లో ప్రయాణించారని అత్యధికంగా హనుమకొండ, భూపాలపల్లి నుండి ప్రయాణికులు ప్రయాణించారని అన్నారు. పెరుగుతున్న రద్దీ కనుగుణంగా బస్సులను నడుపుతున్నామని బస్సులలో మహిళా ప్రయాణికులు ఎక్కువగా ఉన్నారని వారందరూ మహాలక్ష్మి ్ర పథకం బస్సుల్లో ప్రయాణిస్తూ అధిక సంఖ్యలో పుష్కర స్నానాలకు వెళ్తున్నారని అన్నారు. మహాలక్ష్మి ్ర పథకం వల్ల ఆర్టీసీకి అధిక ఆదాయం వస్తుందని ప్రభాతవార్తకు తెలియజేశారు. ఆదివారం నాలుగవ రోజు అత్యధికంగా ప్రయాణికులు ప్రయాణించే అవకాశం ఉందని ప్రభాతవార్తకు తెలియజేశారు. పుష్కర ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రద్దీ కనుగుణంగా బస్సులను రిజర్వ్‌గా ఉంచమని అన్నారు. కాబట్టి సరస్వతి పుష్కర స్థానాలకు వెళ్లే ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సురక్షి తంగా క్షేమంగా గమ్యస్థానం చేరాలని ప్రైవేటు వాహనం వద్దు, ఆర్టీసీ బస్సు ముద్దు అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. హన్మకొండ బస్టాండ్ లో ఎప్పటికప్పుడు పుష్కర బస్సుల ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు తగు సూచనలు ఇస్తున్నారు.



# వయోవృద్ధులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

*మే 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

శనివారం వయోవృద్ధుల డే కేర్ సెంటర్ జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో సైబర్ నేరాలు మరియు వాటిపై అవగాహన సదస్సు వయోవృద్ధుల సంక్షేమ సంఘం గోపాలపురం హనుమకొండ మరియు బన్ను ఆరోగ్యద సేవా సొసైటీ హనుమకొండ వారి సహకారంతో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామ్ కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎల్పిజి ఇండియా హైదరాబాద్ వారు వయోవృద్ధులకి సైబర్ నేరాలు వాటి రకాలు, సైబర్ నేరం జరిగినప్పుడు ఎలా స్పందించాలి ? ఎలా ఫిర్యాదు చేయాలి ? చేరవాణిని సురక్షి తంగా ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శ్యాం కుమార్ వివరించారు. వయోవృద్ధులు మహిళలు మొబైల్ ఫోన్ ఉపయోగం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సైబర్ నేరం జరిగినప్పుడు జాతీయ సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా డబ్ల్యు డబ్ల్యు డాట్ సైబర్ క్రైమ్ డాట్ జివో వి డాట్ ఇన్ ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంస్థ గోపాలపురం అధ్యక్షులు శ్రీ దామెర నర్సయ్య, వరంగల్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ చంద్రమోళి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీమతి అనితారెడ్డి, బన్ను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వీరమల్ల చంద్రజిత్ రెడ్డి, మరియు శ్రీ టి. యుగేందర్, కార్యదర్శి వయోవృద్ధుల సంక్షేమ సంస్థ గోపాలపురం, జిల్లాలోని వివిధ వయోవృద్ధుల సంక్షేమ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇకనుంచి వృద్ధుల డే కేర్ సెంటర్ హనుమకొండలో వృద్ధుల సంక్షేమ సంస్థ ప్రతినిధులతో జిల్లా కమిటీ ఏర్పాటు మరియు వృద్ధులకు సంబంధించిన అన్ని సంక్షేమ కార్యక్రమాల వైద్య, ఆరోగ్య శిబిరాలు, న్యాయ సేవ వివరాలు, వయోవృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే కేంద్రంగా రూపుదిద్దుకోనున్నది. అందరి సహకారంతో 80 మంది వివిధ సంస్థల నుండి మరియు బన్ను స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొనడం జరిగిందని వయోవృద్ధుల సంక్షేమ సంస్థ గోపాలపురం కార్యదర్శి తెరాల యుగంధర్ అన్నారు.









# ఆర్ట్స్ కాలేజీలో 18న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు

*ప్రభాతవార్త (విద్యా విభాగం)హనుమకొండ మే 17:*

స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 18న ఆదివారం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు ఉంటాయని కోర్స్ కోఆర్డినేటర్ సుంకర జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్.ఏ ఇంగ్లీష్, తెలుగు, పొలిటికల్ సైన్స్ ప్రథమ సం ఎం కామ్ ప్రథమ, ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ ప్రథమ, ద్వితీయ సం,ఎం ఎస్ సి బోటనీ ద్వితీయ, ఎమ్ ఎల్ ఐ ఎస్సీ మరియు బి ఎల్ ఐ ఎస్ సి రెండవ స్పెల్ క్లాసులు ఉంటాయని తెలిపారు. కావున విద్యార్థులందరూ సకాలంలో తరగతులు హాజరు కావాలని కోరారు.

# సైదాపూర్ ఎస్ఐ భార్గవ్ ను సస్పెండ్ చేయాలి

**-- టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామనికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను చితకబాదిన సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ ను సస్పెండ్ చేయాలని టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సైదాపూర్



ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ అమాయక దళితుడిని విపరీతంగా కొట్టడం జరిగిందని అన్నారు. బైక్ పై వెళుతుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తుండగా అప్పుడే మహేందర్ కు ఫోన్ వస్తే మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుంటే నీవు ఫోన్ మాట్లాడతావారా అని చెంపలపై విపరీతంగా కొడుతుంటే అక్కడే ఉన్న కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి మా సార్ కు గౌరవం ఇవ్వవా రా అని మా సార్ ముందు ఫోన్ మాట్లాడతావా రా అంటూ లాటితో విపరీతంగా వీపుపై కొట్టాడని అన్నారు. అంతేకాక అసభ్యంగా దూషించాడని అన్నారు. బాధితుడిని మళ్లీ బెదిరించి జైలుకు పంపుతానని, తనదే తప్పని మహేందర్ తో ఒక లేఖ రాయించుకున్నాడని అన్నారు. పోలీసుల చేతిలో గాయపడ్డ మహేందర్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో వారి తల్లిదండ్రులు చేర్పించి చికిత్స అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా బాధితుడి రెండు చెవుల కర్ణభేరీలు పగిలాయని, ఆపరేషన్ అవసరమని డాక్టర్లు చెప్పారని అన్నారు. వారి వద్ద డబ్బు లేకపోవడంతో ఇంటికి వచ్చారని అన్నారు. మహేందర్ గాయపరిచిన ఎస్ఐ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఈ ఘటనపై పోలీస్ ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వేణుగోపాల, రుక్మిణి, సత్యభామ కళ్యాణం

**ఘనంగా తృతీయ వార్షికోత్సవ వేడుకలు**

**కళ్యాణంను తిలకించించిన భక్తులు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని నల్లగుంట గ్రామంలో శనివారం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల కళ్యాణం కనుల పండువగా జరిగింది. తృతీయ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా ఉదయం 6గం.లకు సుప్రభాతంతో మొదలై, 8గం.లకు అష్టోత్తర శతకలశ ఆవాహన పూజ, 10.30గం.లకు అష్టోత్తర శతకలశ పూజ అభిషేకం, మూలమంత్ర హోమం, 01.30 గం.లకు పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపంతోపాటు ఆలయాన్ని కొబ్బరి, మామిడి తోరణాలతోపాటు వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. ముందుగా దేవతామూర్తులను శుద్ధ జలం, పంచామృతంతో అభిషేకం చేశారు. అనంతరం రుక్మిణీ సత్యభామ సహిత శ్రీకృష్ణ కళ్యాణం తర్వాత మంగళహారతులు, భక్తిగీతాలపన, కోలాటం, నృత్యాలు, భజన బృందాలతో పాటలతో, పురోహితులు ముదుంబై వంశీ కృష్ణమాచార్యులు, సహాయ అర్చకులు మరింగంటి గిరిదర చార్యులు, ముదుంబై జయ కృష్ణామాచర్యులు, ఆలయ అర్చకులు మూడుంబై బాలకృష్ణ చార్యులు, గొంగల మటం విజయ్, కొలనుపాక సదాశివుడు, అప్పవారి నరేంద్ర స్వామి, ఉప్పునూతల బ్రహ్మచారి వేదమంత్రాలతో వైభవంగా స్వామివారి కల్యాణం జరిపించారు. వనజ సుధాకర్, చిన్న వెంకటరమణ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, శ్వేత దీపక్, గురు స్వాములు శ్రీనివాస్, రవి, సంజీవ రెడ్డి, సతీష్, రఘు, ప్రశాంత్, మొగిలి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**కార్యదర్శి శరత్.**

**పసర గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం:**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని పసర పంచాయతీ సెక్రెటరీ శరత్ అన్నారు. శనివారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పంచాయతీ కార్యదర్శి శరత్ మాట్లాడుతూ, గ్రామంలో పిల్లల సమస్యలను సమీక్షి ంచడం, మరియు పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా వి సి పి సి, ద్వారా పరిష్కార మార్గాలను తీర్చే విధంగా వి సి పి సి అభివృద్ధి చేయాలని, ప్రతినెల ఫస్ట్ సోమవారం నాడు వి సి పి సి సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు. సోషల్ వర్కర్, బి జ్యోతి మాట్లాడుతూ, పిల్లల ఎలాంటి సమస్యలు వాటిలితే వెంటనే 1098, 112 నం కి ఫోన్ చేసి చెప్తే సమస్యకు పరిష్కార మార్గాలను కల్పిస్తారు వారి భవిష్యత్తుకు తగు మార్గదర్శకలు కల్పిస్తారు. గ్రామంలో అనాధ బాలలకు స్పాన్సర్షిప్ అందించే విధంగా ప్రభుత్వం చూస్తుందని, గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, బాల కార్మికులు లేకుండా, బాలల పైన లైంగిక వేధింపులు జరగకుండా, చూసే బాధ్యత మనందరి పైన ఉంది అని, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్వేత, గ్రామస్తులు అనంతుల శ్రీను, మునీర్, గరుగు ఐలయ్య, వీరయ్య, సీతయ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు



## తునికాకు బోనస్ గోల్ మాలేనా,,,?

**మండలం మొత్తానికి 10 కోట్ల రూపాయలు**

**ఎవరి పాలా యెనో?**

**2011 నుంచి 2024 దాక ఇవ్వని డబ్బులు కేస్టర్ వేటర్ దగ్గరనే తునికాకు బోనస్ నిలిచె మళ్లీ ఇప్పుడు తునికాకు సేకరణ వచ్చె**

తాడ్వాయి ప్రభాతవార్త 17మే



పేదకూలీల చేతుల కష్టమమైన తునికాకు బోనస్ గోల్ మాలేనా? అటవీశాఖ అధికారులు చెల్లించె డబ్బులు ప్రతీ ఏడాది ఇదిగో అధిగో అంటు కాలయాపన చేస్తూ దాటవేస్తున్నారు. కూలీల వద్దనుంచి ఆధార్ కార్డు, తునికాకు సేకరించిన బుక్ జిరాక్స్ ,రేషన్ కార్డు జిరాక్స్ లు బిటదీ కారులు, తీసుకుని రెండెండ్లకిందట ఉన్నతాది కార్లకు పంపించారు. ఇప్పటికి సంవత్సరాలు కావస్తుంది. 2011నుంచి 2025 దాక బోనస్ డబ్బులు రాలేదు. ఒక్కొక్క ఇంటిలో లక్షరూపాయలు వంతున కోటీరూపాయల దాక రావలసి ఉందని కూలీలు అఅటున్నారు తాడ్వాయి మండలం వీరాపురంలో ఒకవ్యక్తి తునికాకు సేకరణకు వెల్లలేదు అతనిపేరున రూ,3 లక్షలు చెక్ వచ్చింది, ఇదేమండలం నర్సింగాపురంలో కళ్లెదారు పనిచేస్తున్నారు. అతని ఇంట్లో బోనస్ డబ్బులు రూ,3 లక్షలు వచ్చాయి ఈవిషయం మండలం లోనె కాకుండా అటవీశాఖలో తెలిసి కలకలం రేపింది. అయినప్పటికి తునికాకు బోనస్ డబ్బుల విషయంపై అవినీతి బాగోతం బయట పడటంతొ వివిధ పత్రికలు టీవి చానల్ల విలేకర్లు అటవీశాఖ అధికారులను నిలదీశారు. మాకుతెలువ దంటూ దాటవేశారు. ఇప్పటికి తునికాకు బోనస్ పంపిణికి నోచుకోలేదనె ఆరోపనలు వస్తున్నాయి. తునికాకు బోనస్ చెల్లింపులో అటవిశాఖ ఉన్నతాదికారి ఉచ్చులో పడినట్లు విమర్సలు వస్తున్నాయి. మా చేతుల కష్టం కాజేసిన అధికారులకు ఉసురు తగులు తుందని కూలీలు శాపనార్థాలు పెడుతున్నారు.

## హనుమాన్ భక్తులకు బిక్ష ఏర్పాటు చేసిన తహసీల్దార్ గిరిబాబు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై సతీష్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ఎల్లారెడ్డిపల్లె అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ భక్తులకు వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు తడిభిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. ముందుగా గురు స్వాములు పులి కోటయ్య, బేతి సతీష్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. అనంతరం హనుమాన్ భక్తులకు వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్, ట్రైనీ ఎస్సై జగదీష్ రెడ్డి లు పాల్గొని తహసిల్దార్ గిరిబాబు తో కలిసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హనుమాన్ దీక్ష మూలంగా భక్తి భావం పెరుగుతుందని, హనుమాన్ భక్తులకు తడిభిక్ష ఏర్పాటు చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భవిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు, మే 17, ప్రభాతవార్త :

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తాగునీటి వసతి, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఓపెన్ చేసి ఎలాంటి పొరపాటు జరగకుండా చూడాలని ఆన్నారు. ఫ్లయింగ్ స్కా ర్డ్స్ , సిట్టింగ్ స్కార్డ్స్, ఏర్పరిచి పర్యవేక్షణ చేయాలని, అందరు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డి. చంద్రకళ డి ఐ ఈ ఓ, ఎన్. వీరేందర్, డి ఇ సి ı5. బి.శ్రీనివాస్ డి ఇ సి చంద్రశేఖర్, డీఎం ఎచ్ ఓ, నాగేశ్వర రావు, డి ఇ, టీ జి ఎన్ పి డి సి ఎల్ సురేష్, సి ఐ, దయానంద్, ఇన్స్పెక్టర్ పోస్టల్ డిపార్ట్మెంట్. ఆయ సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## మారోజు వీరన్న విగ్రహానికి నివాళులర్పించిన బిక్షపతి గౌడ్

ములుగు, మే17, ప్రభాతవార్త :

కామ్రేడ్ మారోజు వీరన్న సొంత గ్రామమైన కరివిరాల గ్రామంలో వీరన్న స్తూపం వద్ద మాట్లాడుతున్న ప్రొఫెసర్ కాసిం సార్ ప్రొఫెసర్ కాసిం తో కామ్రేడ్ మారోజు వీరన్న సతీమణి చైతన్య అక్క వీరన్న కూతురు దిశ పాల్గొన్నారు. ప్రొఫెసర్ కాసిం కరివిరాల గ్రామంలో కామ్రేడ్ మారోజు వీరన్న స్తూపం వద్ద మాట్లాడుతూ కామ్రేడ్ మారోజు వీరన్న తెలంగాణ ఉద్యమంలో కూడా ప్రముఖ పాత్ర పోషించినారు. అని ఆయన అన్నారు. 1997లో సూర్యాపేటలో 30 వేల మందితో తెలంగాణ మహాసభ బహిరంగ సభ కామ్రేడ్ మారోజు వీరన్న నిర్వహించినారని ప్రొఫెసర్ కాసిం అన్నారు. మారోజు వీరన్న విద్యావేత్త మేధావి కులవర్గ పోరాటాలు వర్ధిల్లాలని తెలంగాణలో దళిత బహుజన రాజ్యాధికారం సాధించాలని అనేవారు అని ఆయన అన్నారు. 1999 మే 16వ తేదీన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కరీంనగర్ జిల్లా నర్సింగాపూర్ గ్రామంలో భూటకపు ఎన్కౌంటర్లో కామ్రేడ్ మారోజు వీరన్న ను కాల్చి చంపిందని ఆయన అన్నారు. వీరన్న పిడిఎస్యు విద్యార్థి ఉద్యమం నుండి ఎదిగిన వ్యక్తి అని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పూర్వ పిడిఎస్ యు ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ సి పి యు ఎస్ ఐ పార్టీ భూపాలపల్లి ములుగు జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్, దళిత బహుజన రాష్ట్ర కార్యదర్శి గట్ల రాజయ్య, విద్యావంతుల వేదిక ఉమ్మడి జిల్లా నాయకులు రాదండి దేవేందర్, పిట్టల రాజమోళి తదితరులు ప్రొఫెసర్ కాసిం వెంట ఉన్నారు.



# వాటర్ ప్లాంట్ లపై కానరాని అధికారుల తనిఖీలు?

**-పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు,?**

**-ప్యూరిఫైడ్ వాటర్ పేరిట మాయ, ?**

**-నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్ల ను మూసివేయాలని కోరుతున్న ప్రజలు**

ఎండపల్లి,ప్రభాతవార్త:



ప్రస్తుతం రోజు వారి జీవన విధానంలో ప్రజలు ప్యూరిఫైడ్ వాటర్ తాగడానికి అలవాటు పడ్డారు, ఆరోగ్యం కోసం తాగుతున్న మినరల్ వాటర్ లో అసలు మినరల్స్ తగిన మోతాదులో లేకపోవడం వల్ల, రానున్న రోజుల్లో అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,మండలంలో కొన్ని గ్రామాల్లో నీటి శుద్ధి పేరిట దోపిడీ జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి.ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని తాగునీటి సరఫరా చేస్తున్నారు కొంతమంది అవకాశ వాదులుఅనుమతి లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న నీటి శుద్ధి కేంద్రాల (ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల)పై అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల.మండలంలో పలు గ్రామాల్లో నీటి శుద్ధి పేరిట దోపిడీ జరుగుతుంది. దీంతో వాటర్ ప్లాంట్ల నిర్వహకులు సరఫరా చేసిందే శుద్ధి నీరు అన్నట్లుగా ఉంటుంది. వాటర్ ప్లాంట్ల యజమాన్యాలు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించకుండా మినరల్‌వాటర్ పేరుతో మాయా జాలం చేస్తున్నారనీ, అసలు మినరల్ వాటర్ లో మినరల్స్ తగినంత మోతాదులో ఉండడం లేదని ప్రజలు అభిప్రాయప డుతున్నారు ప్రజా రోగ్యాన్ని దెబ్బతీసే నీటి వ్యాపారానికి కళ్లెం వేయాల్సి న స్థానిక సంస్థలు, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎక్కడా కానరావడం లేదనీ.తనిఖీలు చేపడితే ప్రజారోగ్యానికి రక్షణ కల్పించిన వారవుతారనే అభిప్రాయం వినిపి స్తున్నది.



### నిబంధనలకు నీళ్లు

నిబం ధనల ప్రకారం వాటర్ ప్లాంట్‌లలో ఎయిర్ కండిషనర్‌తో పాటు కెమికల్ ల్యాబ్ మైక్రో బయోలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, బీఐఎస్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఉండాలి. ఇవే కాకుండా అధికారులు ప్రతి మూడు నెలలకోసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తి కరంగా ఉంటేనే లైసెన్స్‌లు ఇవ్వడం కానీ, అంతకు ముందు ఉంటే కొనసాగించడం వంటివి చేస్తారు. ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు కూడా ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

### ఏం చేయాలి,ఎలా చేయాలి

బోరులో నీటిని ట్యాంకులోకి పంపి క్లోరినేషన్ చేయాలి. కొంత సమయం తర్వాత శాండ్ ఫిల్టర్‌లో శుభ్రం చేయాలి. తర్వాత కార్బన్ ఫిల్టర్స్, మైక్రాన్ ఫిల్టర్స్‌లో శుభ్రం చేసి రివర్స్ అస్మాసిస్ చేయాలి. మినరల్స్‌ను జతచేసి ఓజోనైజేషన్ జరపాలి. అల్ట్రా వయోలెట్ రేడియేషన్‌తో శుద్ధిచేసి నమూనాలు తీయాలి. నమూనాలను మైక్రో బయోలజీ, కెమిస్ట్ ప్రయోగశాలలో పరీక్షి ంచాలి. ఆ తర్వాత క్యాన్‌లలోకి, బాటిళ్లలోకి తీసుకోవాలి.

### అనారోగ్యం బారిన ప్రజలు ?

రంగులేని నీరు కాస్తంత తియ్యగా ఉంటే చాలుననే ఉద్దేశ్యంతో శుద్ధ నీరు తయారీ కేంద్రాన్ని నడిపించేస్తున్నారు. నిబంధనల మేరకు నీటిని శుభ్రం చేయకుండానే విక్రయిస్తున్నారు. బాటిల్ నీటిని కొన్న రెండు రోజుల్లోనే అందులో చిన్నచిన్న క్రిములు తయారవుతున్నాయి. ఈ నీటిని తాగడం తో వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని ప్రస్తుతం కొందరికి ఎముకల, పలు రకాల వ్యాధులకు కారణం అవుతున్నాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### నిత్యం వేలల్లో వ్యాపారం

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్యూరిఫైడ్ మంచినీటి పేరుతో ఒక రోజుకు వేలల్లో అక్రమ వ్యాపారం కొనసాగించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.మండల పరిధిలో పలు గ్రామాలతో పాటు, వివాహాది శుభకార్యాలకు, పలు హోటల్స్‌కు వ్యాపార వాణిజ్య సముదాయాలకి, ప్రభుత్వ ప్రైవేటు, కార్యాలయాలకు, గ్రామ పంచాయతీ ప్రజలకు మంచినీటిని ట్రాలీ ఆటోల ద్వారా పెద్ద పెద్ద డ్రమ్ములతో, క్యాన్‌లతో నీటిని సరఫరా చేస్తూ వేలల్లో అడ్డగోలు వ్యాపారం నిర్వహిస్తున్నారనీ, ప్రజలు చర్చించుకుం టున్నారు. ప్రజల దాహార్తిని ఆసరాగా చేసుకొని ఆర్థికంగా సొమ్ము చేసు కుంటూ మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు,మినరల్ వాటర్ ప్లాంట్స్‌కు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఉన్నాయా? లేవా? అవి శుద్ధ జలమా.. కదా అన్నది ప్రజలకు సందిగ్ధంగా మారింది.ఏదేమైనా ఇప్పటికైనా అధికారులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్ లపై తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆవాటర్ ప్లాంట్లను మూసి వేయాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# కురిసిన వర్షం... తడిసిన ధాన్యం..

## ఆవేదనలో అన్నదాతలు

చందుర్తి మే 17 ప్రభాతవార్త:

శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి రైతులు పండించిన వరి ధాన్యం తడిసి ముద్దయింది, రైతులు ఆరుగాలం కష్టపడి పండిం చిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొను గోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతుల ఆవేదనకు అంతులేకుండా పోయింది, చందుర్తి మండలంలో మల్యాల ,రామన్నపేట, కట్టలింగంపేట, లింగం పేట, ఆశిరెడ్డిపల్లె, చందుర్తి నర్సింగాపూర్ , రామన్న పేట, బండపల్లి తదితర గ్రామాలలో కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా తడిసి పోవడంతో అన్నదాతలు ఆవేదనకు గురయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లా డుతూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి



నెలలు గడుస్తున్న , తూకం వేయడంలో జాప్యం తో పాటు ధాన్యాన్ని తరలించడంతో నిరక్ష ్యం చేయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుం దన్నారు. కొన్ని గ్రామాల్లో వర్షానికి ధాన్యం కొట్టుకుపోవడం జరిగింది అన్నారు, కొన్ని గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు ధాన్యం మొల కెత్తింది, బండపల్లి గ్రామంలో మొలకెత్తిన ధాన్యా న్ని రైతు మనోహర్ రెడ్డి చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా



అధికారులకు స్పందించి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, తడిసిన ధాన్యాన్ని కో నుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## శివాలయంలో కుంకుమార్చన

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రం లోని శివాలయం లో నిర్వహిస్తున్న ద్వాదశ జ్యోతిర్లింగ,సహిత మానసదేవి,సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్స వాలలో భాగంగా వేద పండితులు శ్రీపెల్లి బ్రహ్మాచారి,రెవెల్లి తిరుపతి చారి,ఎదులాపురం భాస్కరాచారిల వేదమంత్రోచ్చారణ నడుమ శనివారం ఉదయం సుప్రభాతసేవ,వేదపారాయణం గ్రామదేవతలకు పూజలు



నిర్వహించారు. సాయంత్రం విగ్రహాల యాగశాల ప్రవేశం పంచామృతా భిషేకం,జలదివాసం అష్టదిబ్గంధనం హోమం నిర్వహించారు. అనంతరం మహిళలచే భక్తిశ్రద్ధలతో కుంకు మార్చన నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఆలయ వ్యవస్థాపకులు నీలి రాయమల్లు, గ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కాంగ్రెస్ నాయకుల మీద అక్రమంగా పెట్టిన కేసును కొట్టివేసిన కోర్టు

మంథని రూరల్ ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 2017లో పెద్దపెల్లి జిల్లా రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రజలు, రైతుల పక్షాన పరిహారం కోసం పోరాడిన సందర్భంగా అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా బసంత్ నగర్ పోలీసు స్టేషన్ లో పెట్టిన అక్రమ కేసులో విచారణలో భాగంగా ఈ రోజు నాంపల్లి కోర్టులో విచారణ జరిపిన అనంతరం కేసును కొట్టివేయడం జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ తీర్పుతో రాజ్యాంగ, న్యాయ వ్యవస్థలపై నమ్మకం బలపడిందని చెప్పారు. అప్పట్లో అన్నదాతలకు మద్దతుగా నిరసన చేసినందుకు 12 మందిపై అక్రమ కేసులు నమోదు చేశారని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఈ రోజు కోర్టులో ప్రభుత్వ సలహాదారు హర్కల వేణుగోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,టి జి ఇఆర్పి సలహాదారు శశిభూషణ్ కాచె, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యకులు తిరుపతి యాదవ్, చొప్పరి సదానందం, ఇనుముల సతీష్, ఉప్పట్ల శ్రీనివాస్, ఈర్ల కొంరయ్య, పోలు శివ, స్నెగ్గ రాజేష్, పోతర వేన క్రాంతికుమార్ లు హాజరైనారు.

## మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో భూభారతి కొత్త రెవెన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బుగ్గారం పర్యటనకు ముందు విశ్రాంతి తీసుకుంటున్న మంత్రిని ఎమ్మెల్యే సంజయ్ తో పాటు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ బోనాల పండగ

**- హాజరైన ప్రణవ్**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో బుధవారం నుండి శుక్రవారం రాత్రి వరకు ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వైభవంగా జరిగింది. దీనికి అతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరు కాగా ముదిరాజ్ కుల పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన పెద్దమ్మను దర్శించుకున్నారు.

**- ముదిరాజులకు పెద్దమ్మ ఆశీస్సులుండాలి**

ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ముదిరాజులకు ఉండాలని ప్రణవ్ ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున్న జరుపుకున్న ముదిరాజు కులస్తులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు చొప్పరి సారయ్య, ఉప్పర్వైన రవి, చొప్పరి సంపత్, ఇడుమాల శ్రీనివాస్, హరీష్, పుట్ట సంపత్, నర్సయ్య, మొగిలి, నర్సయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టిన జిల్లా బాస్‌లు

*కాళేశ్వరం, మే 17, ప్రభాతవార్త*



స్తరస్వతి పుష్కరాల నేపథ్యంలో మూడో రోజున కాళేశ్వరానికి భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది. వీకెండ్స్ కావడంతో వాహనాల్లో భారీగా భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు బైకుపై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం



అయ్యారు శనివారం వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరు కుంటున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి ఈదురు గాలులు రావడంతో పుష్కర ఘాట్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులను పునరుద్ధరించే పనిలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు నిమగ్నం అయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించారు. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల కారణంగా టెంట్లు నేలకూలిపోగా వాటిని సవరించే పనులను అర్ధరాత్రి నుండి ప్రతక్ష యృగా కలెక్టర్, ఎస్పీలు హాజరయ్యారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయన్న సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఇద్దరు తమ కాన్వాయిలను పక్కన పెట్టి బైకుపై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టించారు. శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంటుందని అంచనా వేసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

## పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నెక్కొండ, మే 17, ప్రభాతవార్త*



స్వార్ధప్రయోజనాల కోసం పార్టీని వీడకుండా దీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిలుగా పాల్గొనగా పీసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ అమీర్‌అలీఖాన్, మేడి రవిచంద్ర, డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు అని ఎమ్మెల్యే దొంతి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అమీర్‌అలీఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా, ఏకతాటిపై ఉందని అన్నారు. డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మాధవరెడ్డి సీనియర్ నాయకులు అని వారికి అదిష్టానం తగిన స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను సమన్వయం, నాయకులను సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, రమణారెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని

# సిపిఐ ఆద్వర్యంలో ఉపముఖ్యమంత్రికి వినతి

*గార్ల, మే17 ప్రభాతవార్త:*

యేండ్ల తరబడి రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీల పరిధి గ్రామాల ప్రజలకు మండలకేంద్రానికి వెళ్ళడానికి సరియైన రహదారి మార్గం లేక అష్టకష్టాలు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలోనైనా రాంపురం గ్రామసమీపంలోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల కష్టాలను తొలగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరారు. సిపిఐ రాష్ట్రకార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలు, జిల్లా కార్యదర్శి బి. విజయసారధి సూచనల మేరకు రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆద్వర్యంలో శనివారం రాష్ట్రుపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలుసుకొని హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ప్రభుత్వం ఆద్వర్యంలో చేపట్టేందుకు కృషి చేయాలని వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు వానాకాలం వచ్చిందంటే ఈపంచాయితీలకు చెందిన గ్రామాల ప్రజలకు అష్టకష్టాలు మొదలవుతాయని, వరద ప్రవాహంలో అనేకమంది ప్రాణాలు పోగోట్టుకున్నారని, కొంతమంది వరదనీటి నుండి



తప్పించుకొని ప్రాణాలతో బయటపడిన సంఘటనలు మరెన్నో ఉన్నాయని వివరించారు. బడికివెళ్ళే పిల్లలు, పట్టణాలకు కూలీపనులకు వెళ్ళే కూలీలు, అత్యవసర పరిస్థితులు ఎదర్కొంటున్న రోగులు నిత్యం అష్టకష్టాలు పడుతున్నా గత ప్రభుత్వాలకు పట్టింపు లేకుండా పోయిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంలో కాలయాపన చేస్తు ప్రభుత్వాలు మారుతున్నాయే గాని ఈప్రాంత ప్రజల గోడు తీరడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ పార్టీ ఆద్వర్యంలో ఆందోళన, దర్నాకార్యక్రమం, జిల్లాకేంద్రానికి పాదయాత్ర చేపట్టి కలెక్టర్‌కు వినతి పత్రం అందించామని, మండల అఖిలపక్షం ఆద్వర్యంలో కూడ అనేక దఫాలుగా ఆందోళనలుచేపట్టడం జరిగినా ఫలితం లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. సమస్యలు, హక్కుల కోసం పోరాడాల్సిన పనిలేదని మన ప్రభుత్వంలో తీర్చుకోవచ్చుని, తెలంగాణ ఏర్పడితే ప్రజల కష్టాలు తీరుతాయని స్వరాష్ట్రాన్ని సిద్ధించుకొని ఏర్పాటు జరిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూడ సిపిఐ పార్టి ఆద్వర్యంలో, మండల అఖిలపక్షం ఆద్వర్యంలో ఎన్నో దఫాలుగా ఆందోళనలు, ధర్నాలు చేయడం జరిగిందన్నారు. ఇదిగో, అదిగో సర్వేలు, నిధులు మంజూరు అంటు మభ్యపెట్టి 10యేండ్ల పాలనలో ఎన్నికల సమయంలో చివరికి శిలాఫలకంతో కాలయాపనతో సరిపెట్టిందన్నారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకుంటామని ఎన్నికల సమయంలో గ్రామాలలో హమీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని, ఈకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ఈప్రాంత ప్రజల గోసలు పట్టించుకోవాలన్నారు. ఈయేడాదిలోనైనా ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవాలని అందుకు ప్రభుత్వం ద్వారా కృషి చేయాలని వారు కోరారు. వినతి పార్టి మండల నాయకులు రాగం రమేష్, దూపాటి జనార్ధన్, గుగులోత్ వెంకటేష్, దార్ల నాగేష్, సింగు రమేష్, ధరావత్ వీరన్న, ఉపేందర్‌రెడ్డి, సిరిమర్తి నాగరాజు, మాగం లోకేష్, రవీందర్‌నాయక్, తదితరులున్నారు.

## జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రంను సద్వినియోగంచేసుకోవాలి

### - సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

*జనగామ టౌన్, మే 17 ప్రభాతవార్త :*

జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రంను ప్రజలు అందరు ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం శనివారం జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ జనగామ పట్టణంలోని కురుమవాడలో జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రమును ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రమును ఇక్కడి ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రతీచిన్న సమస్యకి పోలీస్‌స్టేషన్, కోర్టు పరిష్కారం మార్గం కాదని, మీ సమస్యలు మీ ప్రేరణతో మీ నిర్ణయంతో మీరే పరిష్కరించుకోవచ్చునని, అలా పరిష్కరించుకోవడానికే ఈ మధ్యవర్తిత్వ కేంద్రం




మీకు చాలా సహాయపడుతుందన్నారు. కోర్టుచుట్టూ పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరగకుండా సమయం, డబ్బు వృధాకాకుండా త్వరగా ఇరుపక్షాలు ఆమోదయోగ్యంగా సమస్యలు పరిష్కరించ బడుతాయని తెలిపారు. ఈ విధంగా పరిష్కరించబడిన సమస్యలు చిరకాలము కొత్త సమస్యలు రాకుండా శాశ్వతముగా పరిష్కారమవుతుందని తెలిపారు. ఉదాహరణకు జడ్జి కోర్టులో ఆయనకున్న అనుభవాలను కుర్మవాడ ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ఈమధ్య వర్తిత్వంలో ఉన్నవారు మూడు రోజులు హైకోర్టు వారిచే ట్రైనింగ్ తీసుకున్నారని, సమస్యలు పరిష్కరించడంలో కొత్త మెలకువలను నేర్చుకున్నట్లు, సమస్యలతో వచ్చిన వారి విషయాలను గొప్యంగా ఉంచుతారని తెలిపారు. ఇక్కడ కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు, అన్ని రకాల చిన్నచిన్న తగాదాలు మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కరించు కోవచ్చునని, పోలీస్ స్టేషన్ నుంచి పంపబడిన సమస్యలను కూడా పరిష్కరిస్తారని తెలిపారు. ఈ మధ్యవర్తిత్వ కేంద్రంలో ఒక్కపైసా కూడా తీసుకోరని, ఉచితంగా మీకు సర్వీస్ ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు జనగామ టౌన్ సిఐ పి.దామోదర్‌రెడ్డి, మధ్యవర్తి మేకపోతుల ఆంజనేయులు గౌడ్, వేరే ప్రాంతం నుండి వచ్చిన మధ్యవర్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# సబ్సిడీపై అందుబాటులో జీలుగు విత్తనాలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సహకార సంఘాల నందు అలాగే ఆగ్రో రైతుసేవ కేంద్రాల నందు జీలుగు విత్తనాలను సబ్సిడీతో అందుబాటులో ఉంచిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జనగామ జిల్లాకి గాను ఐదువేల క్వింటాలు జీలుగు విత్తనాలు అలాట్మెంట్ ఇవ్వటం జరిగిందని, 30కిలోల బస్తా పూర్తిధర 4275కిగాను 2137.5 సబ్సిడీ పోను రూ.2137.5 చెల్లిస్తే



రైతులకు అందిస్తామన్నారు.ఇది 2.20ఎకరాలకు వస్తుందని, విత్తనాలు కావల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్‌తో సంబంధిత ఏఈవోల దగ్గర పర్మిట్ పొంది అగ్రో సేవా కేంద్రాల్లో, వ్యవసాయ సహకర సంఘాల వద్ద విత్తనాలను పొందాల్సి ఉంటుందన్నారు.జీలుగ విత్తనాలను విత్తి ఏపుగా పెరిగిన తర్వాత పంట పొలాల్లో కలియ దున్నడం వల్ల ఆ భూమిలో సారవంతంపెరిగి వచ్చే వర్షాకాలంలో పంట దిగుబడి పెరిగేందుకు ఎంతో దోహద పడుతోందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## బల్దియా 62 వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**బల్దియా మేయర్, కమిషనర్లతో కలిసి ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 62వ డివిజన్ సోమిడి ప్రాంతం లో కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయం తో హనుమాన్ గుడి వద్ద నిర్మించతలపెట్టిన సి సి రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులకు శనివారం స్థానిక వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి శంఖుస్థాపన చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ విజయ శ్రీ రజాలే ఈ ఈ రవి కుమార్ డి ఈ సారంగం ఏ ఈ మేనక స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 22న వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

**వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఈనెల 22న ఆధునికరించిన వరంగల్ రైల్వే స్టేషన్ ను దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తారని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ని ధైర్య సాహసాలతో విజయవంతం చేసిన భారత సైన్యానికి ధన్యవాదాలు తెలిపే సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ తిరంగా యాత్ర పై కార్యక్రమ కన్వీనర్ రత్నం సతీష్ షా అధ్యక్షతన శనివారం సన్నాహక సమావేశం వరంగల్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ హంటర్ రోడ్ లో నిర్వహించడం జరిగింది.అలాగే ఈ సమావేశంలో ఈ నెల 22న భారత ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ రైల్వే స్టేషన్ ని వర్చువల్ గా ప్రారంభించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై కూడ బిజెపి నాయకులు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, అరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళికృష్ణ, గోగికర్ అనిల్ కుమార్, జిల్లా వివిధ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, కాసు శిల్పా, బైరీ నాగరాజు, కందిమల్ల మహేష్ మరియు జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు మరియు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయండి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జల్ హీ అమృత్,**

**నీటి సరఫరా తీరు పై కమిషనర్ తో కలిసి సమీక్షా సమావేశం...**

.వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జల్ హీ అమృత్, నీటి సరఫరా తీరు పై కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాల్సి న అవసరం ఉందని స్టార్ రేటింగ్ ర్యాంకింగ్ ప్రకారం అమృత్ నగరాలకు కేటాయించిన ర్యాంకింగ్ లో జీడబ్ల్యూ ఎంసీ కి ప్రభుత్వం రూ. 3 కోట్ల కేటాయించి, అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో నగరంలోని5 ,15 ఏం ఎల్ డి ఎస్టిపి లలో ఆన్లైన్ కంటినీయస్ మానిటరింగ్ సిస్టమ్ (ఓ సి ఈ ఏం ఎస్) ఏర్పాటు కు,ఎస్ టి పి భవనాల మీద సోలార్ ఎనర్జీని తయారు చేయడం కోసం ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 70 కిలో వాట్స్ ఉత్పతి చేసే యూనిట్ కు, 15 ఏం ఎల్ డి ప్లాంటు యందు మురికి నీటిని శుద్ధీకరించి పరిశ్రమలకు పంపడానికి వీలుగా (రీ యూజ్) ఏర్పాటు చేయుటకు మొత్తం గా రూ.3 కోట్లకు ప్రతిపాదనలు పంపించాలని మేయర్ అధికారులకు సూచించారు. నీటి సరఫరా తీరు ను సమీక్షి ంచిన మేయర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి చివరి పాయింట్ వరకు నీటి సరఫరా జరిగేలా చూడాలని ఎప్పటికప్పుడు లీకేజీ లను అరికట్టాలని నీరు అందని చివరి ఏరియాలకు నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా జరగాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవికుమార్ మాధవి లత సంతోష్ బాబు స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.



## కేయూ దూరవిద్య పరీక్షలను పరిశీలిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 17 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య బీఎల్ఐఎస్సి, ఎంఎల్ఐఎస్సి పరీక్షల తీరుతున్నులను దూరవిద్య పరిక్షాకేంద్రంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పరిశీలించారు. రిజిస్ట్రార్ వెంట విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి.సురేష్ లాల్, ఆచార్య వై. వెంకయ్య, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ జి.పద్మజ, డాక్టర్ బి.సీతారాం తదితరులు ఉన్నారు.



## సభ వేదిక నిర్మాణానికి భూమి పూజ

*బచ్చన్నపేట, మే 17 ప్రభాతవార్త :*

పూర్వ విద్యార్థి ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ బచ్చన్నపేటలో సభ వేదిక నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ బచ్చన్నపేట పాఠశాలలో పూర్వవిద్యార్థి, ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన కీర్తిశేషులు సీ.ఎం రాఘవరాజు కుమారుడైన సీ.ఎం హరిచరణ్ రాజు, విద్యార్థుల సౌకర్యార్థం తానే స్వయంగా వ్యయం చేసి సభవేధిక నిర్మించేందుకు ముందుకు రావడం అభినందనీయం అని, ఈ డయాస్ నిర్మాణానికి సంబంధించి భూమిపూజ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకరెడ్డి, ఏఎంసిపి చైర్‌పర్సన్ లత, హరిచరణ్ రాజు, పి.యాదగిరి, స్టాఫ్ సెక్రటరీ లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, మల్లారెడ్డి, నరసింహారెడ్డి జూనియర్ అసిస్టెంట్ రవికుమార్, రజిత రిటైర్డ్ ఉపాధ్యాయులు గట్టు రామచంద్రం, గ్రామస్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇప్పటికే హరిచరణ్ రాజు మా పాఠశాలకు సైన్స్ ల్యాబ్ అందించగా, ఇప్పుడు సభ వేదిక నిర్మాణానికి సహకరించడం అభినందనీయం అన్నారు. ఈ విధంగా పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం హర్షణీయం" అని పేర్కొన్నారు. అంతేగాక, పాఠశాల చరిత్రను నిలుపుకునేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు కూడా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# వరంగల్ వార్త

## కౌన్సిల్ హాల్ పునరుద్ధీకరణ పనులు పరిశీలించిన మేయర్ ,కమిషనర్,

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులతో పాటు స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణ పనులను శనివారం క్షేత్రస్థాయి లో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి తనిఖీ చేసి పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత, డి ఈ కార్తీక్ రెడ్డి, ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేయూ ఎంబీఏ నాలుగో సెమిస్టర్ ప్రశాంతంగా ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 17 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ ఎం.బి.ఎ. నాల్గవ సెమిస్టర్ పరిక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం జరిగిన పరిక్షలకు మొత్తం 2100మంది విద్యార్థులకు గాను 1950మంది విద్యార్థులు పరీక్ష (93శాతం) వ్రాసినట్టు తెలిపారు. కాంపస్‌లోని కామర్స్ కళాశాల పరిక్షా కేంద్రాన్ని సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అసిం ఇక్బాల్, డాక్టర్ ప్రగతి ఉన్నారు.



జనగామ వార్త

## ఖిలాషాపూర్ కేజీబీవీ అప్‌గ్రేడ్

### -ఎంఎల్‌టి కోర్సులో 40 సీట్లు

**రఘునాథపల్లి, మే 17 (ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్‌లో గల కేజీబీవీని అప్‌గ్రేడ్




చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వం ఇంటర్మీడియట్ వరకు పొడిగిస్తూ ఒకేషనల్ కోర్స్ (ఎంఎల్‌టీ) మంజూరు చేసింది. ఈ కోర్సులో 40సీట్లు అందుబాటులో ఉన్నట్లు స్పెషల్ ఆఫీసర్ జి.హేమలత తెలిపారు. ఆసక్తి కలిగిన పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆరవ తరగతిలో 40సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందులోనూ ఉత్సాహవంతులైన వారు చేరాలని కోరారు. వివరాల కోసం 9666930586 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## దాడి చేశానన్నది అవాస్తవం

**బచ్చన్నపేట, మే 17 (ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలో భూతగాధ విషయంలోనూ కాస ఐలయ్యపై దాడి చేశానని సోషల్ మీడియాలో ప్రచారం చేసింది అవాస్తవమని, బియ లింగయ్య గ్రామ రైతులు స్పష్టం



చేశారు. శనివారం వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం తనపట్టా భూమిలో చెట్లను తొలగిస్తున్న క్రమంలో పక్క రైతు కాసా ఐలయ్య అడ్డుపడగా నెట్టి వేసుకోవడం జరిగిందని, ఇట్టి విషయంపై గోడ్డలితో దాడి చేశారని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వాస్తవాన్ని గమనించి నిజా నిజాలు తెలుసుకోవాలని అనవసరపు అభియోగాలు మోపకూడదని బియ లింగయ్య వెల్లడించారు. వీరి వెంట గ్రామ రైతులు మాద సత్తయ్య, ఆలేరు ఓజాలు, చక్కిళ్ళ సిద్దయ్య, కామల్ల సిద్దయ్య, దయాలసిద్దులు, ఆలేరు వెంకటమ్మ, సత్తమ్మ, మేక ఐలవ్వ, కాస కొండవ్వ, పలువురు పాల్గొన్నారు.

## ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
మానకొండూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడుతగా మండలానికో గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వగా, ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కాగా, పైలట్ గ్రామం మినహా మిగితా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు వేగవంతం చేశామని, త్వరలోనే తేదీ ఖరారు చేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

## సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా కావటి యాదగిరి ఏకగ్రీవం

**రఘునాథపల్లి, మే 17 (ప్రభాతవార్త:**




రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లిలో కురుమసంఘం భవనంలో సిపిఐ పార్టీ మండల నూతన కమిటిని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలో భాగంగా సిపిఐ మండల కార్యదర్శిగా కావటి యాదగిరి, సహాయ కార్యదర్శిగా కందుకూరి మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మండల కమిటీ సభ్యులుగా పసుల దానియెల్, మడిగంటి సోమయ్య, దేవర అబ్బయ్య, జెనిగల అంజయ్య, గుండ్ల మురళి, ముప్పిడి ఎల్లయ్య, ఉడుముల జయమ్మ, తుడి శ్రీనివాస్, సాదం అశోక్, కాగితాల రాములు, పందుగ మల్లేశం, బీర్ల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి నర్సి రెడ్డిని ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేధాలు

**తరిగొప్పుల, మే 17 (ప్రభాతవార్త :**
తరిగొప్పుల గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పందుగ కనకయ్య ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ మాట్లాడుతూ మొన్న నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఇతర



గ్రామాలకు సంబంధించిన వ్యక్తులను మండల అధ్యక్షుడిగా నియమించడం తగదని మేము అనలేదని మండల అధ్యక్షుడిగా ఏ గ్రామానికి చెందిన వ్యక్తిని నియమించిన తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. వారి స్వార్థ ప్రయోజనానికి మా వాక్యలను వక్రీకరిస్తూ వారి స్వార్థ ప్రయోజనానికి వాడుకోవడం తగదని చిలువేరు సంపత్ అన్నారు. ఏదిఏమైనాప్పటికీ సామరస్యంగా పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేయాలని కోరారు. తమకు సమర్థవంతమైన అధ్యక్షుడు కావాలని గ్రామాలకు సంబంధం వారు అన్నారు. మండల అధ్యక్షుడు వగల బోయిన యాదగిరి పదవిని అడ్డు పెట్టుకుని పలు అవినీతికి పాల్పడినట్లు కేజీబీవీ లో నిస్పష్టంగా ఉద్యోగం ఇప్పిస్తానని ఓ మహిళ వద్ద డబ్బులు అడగడం తో పార్టీపై ప్రజలకు సంతృప్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామెర తమోస్, అర్జుల కరుణాకర్, సుంకరి యాదగిరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ అర్జుల సుధాకర్ రెడ్డి, నాయకులు పందుగ కనకయ్య, మంద చంద్రయ్య, సుంకరియాదగిరి, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, జయరాజ్, కర్ణాకర్‌రెడ్డి, ప్రసాద్, పోశయ్య, కొయ్యడ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిమాణిక్యం భూసమస్యపై ఆర్డీవో విచారణ

### తహసీల్దార్ పై తప్పుడు ఆరోపణలు అంటూ ధ్వజం

### బాధితుల భూరికార్డుల ఆనవాలు కార్యాలయంలో లేవు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**
చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన బోయిని దేవేంద్ర, కొమురయ్య, గణేష్ లు తమ భూసమస్యపై కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా శనివారం రోజున విచారణ నిమిత్తం కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ తహసీల్దార్ కార్యాలయం చిగురుమామిడి కి వచ్చారు. గత పదిహేను సంవత్సరాలకు సంబంధించిన ముదిమాణిక్యం గ్రామ భూరికార్డులు పరిశీలించిన అనంతరం ఈ సమస్యకు సంబంధించిన బాధితులు, గ్రామస్తులతో ఆర్డీవో భేటీ అయ్యారు. 215 సర్వే నెంబర్ 0.28 గుంటలకు సంబంధించిన అసైన్డ్ భూమి వివరాలు, రికార్డులు తహసీల్దార్ కార్యాలయంలో లేవని, పట్టా ఎలా వచ్చిందనే రికార్డులు సైతం బాధితులు కూడా చూపించలేకపోయారని, సమీప రైతులు 215 సర్వే నెంబర్ లో 0.28గుంటలు వారికి ఎలా పట్టా అయిందని, ఇది వరకే భూమి కలిగి ఉన్న వారు ఏ విధంగా పేదవారు అవుతారో తెలపాలని, ఏ అర్హతతో భూపంపిణి చేశారో విచారణ చేయాలని, గ్రామం లోని ఏ పేదవారికి ఇవ్వని ప్రభుత్వ భూమిని వీరికి ఏ విధంగా ఇచ్చారో తెలిపాలని వచ్చిన ఫిర్యాదు ఆధారంగా మాత్రమే విచారణ చేసిన తహసీల్దార్ రమేష్ పై ఆధారం లేని ఆరోపణలు చేయడం సరికాదని, ఐదు లక్షలు అనే నిరాధారమైన ఆరోపణలో కూడా వాస్తవం లేదనే విషయాన్ని తాము గ్రహించామని ఇట్టి నివేదికను కలెక్టర్ గారికి రిపోర్ట్ చేస్తానని ఆర్డీవో మహేశ్వర్ విలేకరుల సమావేశం లో తెలిపారు. మొదట వీరికి పేద భూపంపిణి కింద ఇచ్చిన భూమి అనర్హులని తేలడంతో అప్పటి రెవిన్యూ అధికారులు భూపంపిణి పట్టా నిలిపివేసి సదరు వీఆర్వో ను అనర్హులను, అర్హులుగా ఎందుకు సిఫార్స్ చేశావ్ అని మందలించినట్లు తెలిసిందన్నారు. తరువాత భూరికార్డుల్లో వీరికి పట్టా ఎలా వచ్చిందనే ఆధారాలు, అసైన్మెంట్ రిజిస్టర్, ఇన్వార్డ్ రిజిస్టర్లో, నోట్ ఫైల్ కూడా ఇప్పటికి లేకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని ఆర్డీవో అంటున్నారు.

## శిశుమందిర్ లో సీబీఎస్ఈ అమలు భేష్

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంవల్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొందిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు. శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను



సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచిందన్నారు. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు. సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీప నిరంజనాచారి, పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.




# బహుజన రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త



బహుజన రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు అన్నారు. నర్సంపేట కేంద్రంలో తనుగుల రామచంద్రు ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభ కరపత్రం రిలీజ్ చేశారు. జూన్ 7,2025రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్లో ఆవిర్భావ సభ జయప్రదం చేయాలని శనివారం నర్సంపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కరపత్రం రిలీజ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జన్ను సాంబయ్య, బిఆర్పి కన్వీనర్, బుర్రి సాగర్ జీరో సెవెన్, శ్రీకాంత్, కన్వీనర్ సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గొప్ప శుభవార్త ఇన్నాళ్లు బానిసలుగా ఉన్న బహుజనులకు అండగా, బలంగా ఉన్న బానిస సంకెళ్ళను తెంచడానికి తెలంగాణ రాష్ట్రంలో నూతన రాజకీయ పార్టీగా బహుజన రాజ్యాధికార పార్టీని ఆవిర్భవిస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. మనందరికి బలంగా ఆర్థికంగా సామాజికంగా విద్య వైద్య భూమి ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు అణిచివేయడం జరిగిందన్నారు. బహుజన రాజ్యాధికార పార్టీ రాజ్యాధికారమే లక్ష్యంగా యుద్ధానికి సిద్ధమయ్యే సాగుదాం ఎవరి వాటా వారికి దక్కేలా అలుపెరుగని పోరాటం చేస్తూ ముందుకు సాగుదామని తెలియజేస్తూ జూన్ 7న జరిగే ఆవిర్భావ సభను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రకులంలో పేదలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఉద్యమకారుడు కొర్ర గవర్ సింగ్ ,పీసరి రజిత బాణాల, శాయిదా రాష్ట్ర కో కన్వీనర్ కోట కవిత, తనుగుల స్వప్న, అంజి, మాదాసి రాధా, సంపూర్ణ, వనమ్మ, ప్రవంతి, భవ్యశ్రీ, హన్నక్క, మారెపల్లి శ్రీలత, నరసయ్య, మచ్చిక విజయ తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సకాలంలో చెల్లించాలి

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త



స్వయం సహాయక గ్రూప్లో ఉన్న మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలని యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బాలాజీ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్ సభ్యులు తమ అవసరాల కోసం తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి తోడ్పడాలని ఎలాంటి డిఫాల్టు లేకుండా రుణాలు చెల్లించిన గ్రూపులకు తిరిగి వారి కోరినంత రుణాన్ని మంజూరి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్పి వహిద, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## రసాయనాలను తగ్గించి సేంద్రీయం వైపు అడుగులు వేయండి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త




వ్యవసాయ పంటలపై రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్దతుల వైపు అడుగులు వేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండలంలోని గురిజాల గ్రామ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రస్తుత పరిస్థితులను బట్టి వ్యవసాయంలో పద్దతులు మార్చుకుంటే బాగుంటుందని అన్నారు. విపరీతమైన ఎరువులు, పురుగుమందులు, రసాయనాల వలన ప్రకృతి దెబ్బతినడమే కాకుండా రైతులకు అధిక పెట్టుబడి అవుతుందని అదేవిధంగా చీడపీడలు ఇట్టి రసాయనాలను తట్టుకొని పంటలను నాశనం చేస్తున్నాయని తద్వారా రైతులకు కనీస దిగుబడి రాక పెట్టుబడి రావడం లేదన్నారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం భూములకు మంచిది కాదన్నారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు సేంద్రీయ పద్దతులను అనుసరించి మేలు రకమైన పంటలను పండిస్తే తక్కువ పెట్టుబడి అవుతుందని రైతులు కూడా లాభాల వైపు ప్రయాణిస్తారని అన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై దృష్టి పెట్టాలన్నారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. జేడీఏ అనురాధ, శాస్త్రవేత్తలు, స్థానిక ఏడిఏ రాంరెడ్డి, ఎంపిడివో శ్రీనివాసరావు, ఏఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏసీపీని కలిసిన ఎన్హెచ్ఆర్సి కమిటీ సభ్యులు

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

నర్సంపేటకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ కమిషనరల్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) రవీందర్రెడ్డిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్(ఎన్హెచ్ఆర్సి) కమిటీ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా యువత విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి మత్తుకు బానిసలు అవుతు ఎక్కడపడితే అక్కడ ఘర్షణలకు పాల్పడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి అరికట్టడంలో మీ పోలీసులు అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా గుట్కా, తంబాకు లాంటివి నియోజకవర్గం ఇష్టానుసారంగా వ్యవహరించే భూదందాదారులకు రౌడీ షీటర్ల పట్ల కూడా దృష్టి సారించాలని అన్నారు. దానికి ఏసీపీ రవీందర్రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరి చెన్నూరి రవి, జిల్లా సెక్రటరిలో మద్దెల శ్యామ్కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరి బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, నర్సంపేట మండల సెక్రటరి మారపాక రమేష్, కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ కర్రి శివాజీలతో పాటు సభ్యులు పాల్గొన్నారు.



## రక్తపోటు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, మే 17, ప్రభాతవార్త



రక్తపోటు రాకుండా జాగ్రతలు పాటించాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల ప్రదేశిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా వైద్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు రక్తపోటు రాకుండా ఉప్పు కారం తక్కువ తీసుకోవాలన్నారు. వ్యాయామం చేయాలన్నారు. మెడిటేషన్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారు బీపీ షుగర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సలోమి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్టాఫ్ నర్సు జ్యోతి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు సరస్వతి, సరిత, హెల్త్ అసిస్టెంట్లు రహిమాన్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## అవియుక్తరెడ్డికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ యువనాయకులు

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు అవియుక్తరెడ్డికి శనివారం హైదరాబాద్ శంశాబాద్ ఎయిర్పోర్టులో నర్సంపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఘన స్వాగతం పలికారు. అమెరికాలో చదువుకుంటున్న అవియుక్తరెడ్డి సెలవులపై శనివారం స్వదేశానికి చేరుకోగా కాంగ్రెస్ జిల్లా నాయకులు పెడిదెల నవీన్కుమార్, విజేందర్రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు యువనాయకులు శనివారం ఉదయమే శంశాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకొని అవియుక్తరెడ్డికి ఘనస్వాగతం పలికి శాలువాలు పూలమాలలతో సన్మానించి ఆయనను హన్మకొండకు తీసుకొచ్చారు.



# గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలని, గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ భాగంగా అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు గొర్రెల పంపిణీపై ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని మండిపడ్డారు. గొర్రెల కాపరుల సహకార సంఘంలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. గొర్రెలకు, మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ, కురుమలను మోసం చేసినట్లే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక్క హామీ అమలు చేయకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు. గొర్రెల కోసం కట్టిన డిడిలను సంవత్సరం కాలం పాటు ఉంచుకొని వాపస్ ఇచ్చారని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలో భాగంగా రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను, సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన. పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కుక్కల సతీష్, జక్క రవి, కుక్కల రాజు, నాంపారి కుమార స్వామి, జన్ను రమేష్, కావటి నరసింహారావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ పంపిణీ

*భూపాలపల్లి, మే 17, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో రెండు వారాలుగా వృతి నైపుణ్య శిక్షణ తీసుకొని పూర్తి చేసిన విద్యార్థులకు వృతి విద్యా సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందని ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలియజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి సోలార్ శిక్షణలో 24 మంది ,డ్రోన్ శిక్షణలో 29 మంది వృతి శిక్షణ తీసుకొని పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరిగింది. ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వాస్తవం రూపం దాల్చడానికి భూపాలపల్లి గౌరవ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి ఎంతో ఉందని, ఇంత త్వరగా ఇస్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పూర్తి కావడానికి ఆయన



ఎంతో చొరవ చూపరని ఆయన కొనియాడారు. ఈ స్కిల్ నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ శిక్షణ చాలా ఉపయోగకరంగా, మరియు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ఉంటుందని, మన కుటుంబానికి మనం పోషించుకోవడానికి స్వయం ఉపాధిగా ఈ శిక్షణ శిబిరంలో నేర్చుకున్న విద్యార్థులు బయట స్వయంగా వారే ఉపాధి పొందే అవకాశాలు చాలా మెరుగుగా ఉంటాయని ఆయన తెలియజేశారు. విద్యార్థులు శిక్షణ తీసుకోవడమే కాక ఇక్కడితో ఆగి పోకుండా స్వయం ఉపాధి పొందడానికి కృషి చేయాలని అలా చేస్తేనే, సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకవచ్చినవారు అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతమంది విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా భవిష్యత్తుకు బాట వేస్తారో వారు ఉన్నత స్థాయికి వెళ్లగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా కొన్ని కోర్సులు త్వరలోనే ప్రారంభమవుతాయని అందులో మొదటిగా డిటిపి కోర్సు ప్రారంభమవుతుందని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర , పర్సనల్ మేనేజర్ మారుతి, గనుల వృత్తి శిక్షణా కేంద్రం మేనేజర్ రామన్ పాటక్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న స్టాళ్లు

*కాళేశ్వరం, మే 17, ప్రభాతవార్త*




సరస్వతి పుష్కరాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పుష్కర స్నానాలకు వచ్చే భక్తులు సౌకర్యార్థం 55 స్టాళ్లు ఏర్పాటు చేసి వివిధ రకాల చేనేత ఉత్పత్తులు అలాగే జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఖైదీలు తయారు చేసిన చేనేత ఉత్పత్తులు వివిధ రకాల గృహ అవసరాలకు ఉపయోగపడే వస్తువులను విక్రయిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు తయారు చేసిన పిండి వంటలు, చేనేత వస్త్రాలు, వాటర్ అండ్ కూల్ డ్రింక్స్, పూజా సామాగ్రి, కిరాణం మరియు బెడ్ కవర్స్ మహిళా క్లాత్ మరియు ఫ్యాన్సీ స్టోర్స్, తెలంగాణ పిండివంటలు కేరళ, డ్రైఫ్రూట్స్, హల్వా తదితర వివిధ రకాల తిను బండారాలు, చేనేత బట్టలు విక్రయిస్తున్నారు. చేనేత శాఖ ఆధ్వర్యంలో 13 రకాల స్టాళ్లు ఏర్పాటు చేశారు. స్టాళ్ళు పర్యవేక్షణకు డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ పర్యవేక్షణ అధికారులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నియమించారు. ఇద్దరు ప్రత్యేక అధికారులు నిరంతరం స్టాళ్ల పర్యవేక్షణ చేస్తున్నారు. పుష్కరాలు జరిగే అన్ని రోజులు ఈ స్టాళ్ళు అందుబాటులో ఉంటాయని ప్రజలు కొనుగోలు చేయుటకు వివిధ రకాల చేనేత ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. స్టాళ్ల సందర్శించి గృహోప అవసరాలకు ఉపయోగించే వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని పర్యవేక్షణ ప్రత్యేక అధికారి నరేష్ తెలిపారు.

## చిట్యాల టౌన్ అధ్యక్షుడిగా లక్ష్మణ్ గౌడ్

*చిట్యాల, మే 17 ప్రభాతవార్త:*



చిట్యాల మండల కేంద్ర టౌన్ అధ్యక్షుడిగా బుర్ర లక్ష ్మణ్ గౌడ్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్ష ఎన్నికలు శనివారం జరిగాయి. చిట్యాల టౌన్ ఎంపీటీసీల పరిధి ఇన్చార్జీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గు మ్మడి శ్రీదేవి సత్యనారాయణ, రాష్ట్ర మహిళా కార్యదర్శి పింగిలి జ్యోతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహించినట్లు వారు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన బుర్ర లక్ష ్మణ్ గౌడ్ ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఆ ల్లగొండ కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శోభాయమానంగా హనుమాన్ శోభా యాత్ర

### మత సామరస్యం చాటిన ముస్లిం యువకుడు

### శోభాయాత్రకు డిజే సమకూర్చిన గౌస్ పాషా

*రేగొండ, మే 17 ప్రభాతవార్త :*



రేగొండ మండల కేంద్రంలో సామల తిరుపతి రెడ్డి స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర శనివారం శోభాయమానంగా నిర్వహించారు. హిందువులు ప్రాధాన్యమిచ్చే హనుమాన్ శోభాయాత్రకు ముస్లిం యువకుడు గౌస్ పాషా డిజె సమకూర్చి మత సామరస్యం చాటాడు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ప్రతిమను వాహనం పైకి చేర్చి సర్వాంగ సుందరముగా అలంకరించారు. అనంతరం మండలకేంద్రంలోని వీధి వీధి నా ఆంజనేయ నామస్మరణతో ఉరిగింపు నిర్వహించారు. శ్రీ రామ నామస్మరణతో మండల కేంద్రం పులకించిపోయింది. గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. పిల్లలు, హనుమాన్ స్వాములు భక్తి గీతాలను నృత్యాలు చేస్తూ శోభాయాత్ర సందడి చేశారు. ఎక్కడ చూసినా కాషాయం రంగు జెండాలు రిపరెపలాడాయి. జై శ్రీరాం, జై హనుమాన్ అంటూ స్వాములు స్వాములు చేసిన శోభాయాత్ర వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సామల తిరుపతి గురుస్వామి, ఏనుగు జనార్ధన్ గురు స్వామి, భాస్కర్ల రాజు గురుస్వామి, ఎడ్ల శ్రీను గురుస్వామి, శ్రీకాంత్ గురుస్వామి, గజ్జెల సుమన్ గురుస్వామి, స్వాములు పొద్దుటూరు మధుకర్ రెడ్డి, నరసింగరావు, సుమన్ రెడ్డి, అంజి, సురేష్, ఎల్దండి నరేష్ , కృష్ణ, నరేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబటి కృష్ణమూర్తి పై చర్యలు తీసుకోవాలి

*భూపాలపల్లి, మే 17, ప్రభాతవార్త*



ఐ ఎన్ టి యు సి పేరును అక్రమంగా వినియోగిస్తున్న అంబటి కృష్ణ మూర్తిపై రాష్ట్ర డీజీపీ రాష్ట్ర కమిటీ తరపున ఆ యూనియన్ తెలంగాణ రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఆర్డీ చంద్ర శేఖర్ శనివారం చర్య తీసుకోవాలని కోరుతూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి (ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) సంస్థ తరపున, జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో అనేక హక్కులు సాధించటం తో పాటు కొన్ని ఏళ్లుగా కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందన్నారు. ఈ క్రమంలో అంబటి కృష్ణ మూర్తి అనే వ్యక్తి తాను ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడినని తప్పుడు ప్రకటనలు చేస్తూ, సంస్థ పేరు, లోగో, బ్యానర్ను అక్రమంగా వినియోగిస్తూ, వ్యక్తిగత మరియు రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని,ఈ అక్రమ కార్యకలాపాలు కార్మిక సమాజంలో గందరగోళానికి దారితీస్తూ, పబ్లిక్ను తప్పుదారి పట్టిస్తున్నాయన్నారు. దశాబ్దాలుగా శ్రామికుల హక్కుల కోసం పోరాడుతున్న ఐ ఎన్ టి యు సి ప్రతిష్టను ఈ చర్యలతో దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఈ నేపథ్యంలో అంబటి కృష్ణ మూర్తి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఐఎన్టియుసి పేరును, లోగోను, బ్యానర్ను మరెంత మాత్రాన ఉపయోగించకుండా నిరోధించాలంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ కు అధికారికంగా ఫిర్యాదు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ధర్మపురి, కంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, ఆదిల్ షరీఫ్, శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్ రాంశెట్టి నరేందర్ పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

*భూపాలపల్లి, మే 17, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని యోధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆదివారం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సాయి బాబా ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచితంగా షుగర్ వ్యాధికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## రామ నామ స్మరణతో మారు మోగిన చిట్యాల

*చిట్యాల, మే 17 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు శనివారం నగర సంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమాన్ భక్తులు చేపట్టిన నగర సంకీర్తన రామనామ స్మరణతో మండల కేంద్రం మార్మోగి ంది . గురు స్వామి ఈగ కోటి, బ్రహ్మం, చారి, అంకం రమేష్, కొక్కుల కరుణాకర్, చిలుకల సదానందం, జంగాపల్లి సతీష్ ల ఆధ్వర్యంలో డీజే సప్పులతో హనుమాన్ స్వాములు పురవీధుల గుండా అంజన్న స్వామి , శ్రీరామ స్మరణతో గంతులేస్తూ దైవభక్తిని చాటారు. అంజన్న స్వామి భక్తులు చేసిన నగర సంకీర్తన సూపరు లను ఆకట్టుకుంది. జంగాపల్లి సతీష్, అంకం సదానందం, కన్నె స్వాములు సతీష్, ప్రవీణ్, నాగరాజు, నగేష్, సురేష్, బిట్టు, దేవస్థాన హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# అంధకారంలో మానుకోట ప్రధాన వీధి

మహబూబాబాద్ టౌన్,మే17,ప్రభాతవార్త:
మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని 32వ వార్డు ప్రధాన రహదారిలో గత కొద్దిరోజుల నుండి వీధిలైట్లు వెలుగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం లక్షల్లో వ్యాపారం జరుగుతున్న ప్రధాన వీదిలో లైట్లు వెలుగకపోవడంతో వ్యాపారస్థులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డుపై చిమ్మచీకటి ఉండడంతో బంగారు ఆభరణాలు, బట్టలు ఇతర సామాగ్రిని కొనుగోలు చేసి చీకట్లో తీసుకెళ్లడంతో చీకట్లో ఎవరైనా అపహరించే అవకాశాలు ఉన్నాయని కొనుగోలు దారులు కూడా ఆరోపిస్తున్నారు. రైల్వేస్టేషన్ పార్కింగ్ స్థలం వద్ద ఉన్న లైటింగె అంతోకొంత ఈ వీధికి వెలుతురుని



ఇస్తుందన్నారు. అంతేగాకుండా రోడ్డుకు ఉన్న దుకాణాల యజమానులు కూడా రాత్రివేళ లైట్లు వెలుగకపోవడంతో కంటిమీద కునుకు లేకుండా గడుపాల్సి వస్తుందని ఈ చీకట్లో ఎప్పుడు దొంగలు చొరబడుతారోనని భయంతో ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు చొరవచూపి వీదిలైట్లను మారమత్తు చేయించి విద్యుత్ దీపాలు వెలిగే విధంగా కృషిచే యాలని కోరుతున్నారు.

**-మున్సిపల్ డిఈ ఉపేందర్ వివరణ:**
ఇట్టి విషయం నా దృష్టికి రాలేదు. విచారణ చేసి రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రధాన వీదిలో వీదిలైట్లు వెలిగేలా చూస్తామన్నారు.

## రక్తపోటు నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**-డాక్టర్ గుగులోతు రవి**

మరిపెడ,మే17,ప్రభాతవార్త:



రక్తపోటు నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ హైపర్‌టెన్షన్‌కు కొన్ని ప్రధాన కారణాలలో జీవనశైలి, రోజువారిగా తీసుకునే ఆహారం, వ్యాయమాలు చేయకపోవడంతో రక్తపోటు వస్తుందన్నారు. అధిక రక్తపోటును సకాలంలో గుర్తించి చికిత్స అందించకుంటే చివరకు గుండెజబ్బు వచ్చే ప్రమాదం ఉందన్నారు. రక్తపోటు గురించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వలన పరిస్థితి తీవ్రంగా మారుతుందన్నారు. రక్తపోటును కచ్చితంగా నిర్ధారించుకొని నియంత్రించుకోవాలన్నారు. హైపర్‌టెన్షన్‌ను క్రమం తప్పకుండా కొలుస్తూ అదుపులో ఉంచుకోవడం ద్వారా దీర్ఘకాలిక అనారోగ్యాలు, ప్రమాధాలను తగ్గించుకోవచ్చన్నారు. అధిక కొవ్వు పదార్థాలను తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటివి రక్తపోటుకు ప్రధాన కారణాలు అన్నారు. అధిక రక్తపోటు వలన తలనొప్పి, వికారం, వాంతులు, తల తిరుగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయన్నారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, రోజువారి వ్యాయామాల వలన సమస్య దరిచేరకుండా చూసుకోవచ్చన్నారు. పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ హుస్సిన, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం

కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:
ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తనిఖీ చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన నిర్వాహకులతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో సుమారు 18.17 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పాల్వంచ మండలంలో ఐ డి ఓ సి కార్యాలయం, పాండురంగాపురం మరియు శ్రీనివాస్ నగర్ కాలనీ యందు నూతనంగా నిర్మించనున్న 33/11 కే. వి ల మూడు విద్యుత్ ఉపకేంద్రములు, కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సూపరిటెంటింగ్ మరియు డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయం, జిల్లా స్టోర్ కార్యాలయం మరియు విద్యుత్ నియంత్రికల మరమ్మత్తుల కేంద్రములకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, ఎన్ పి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, సింగరేణి సిఎండి బలరాం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

## గిరిజన ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**-రాష్ట్ర గిరిజన ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే17,ప్రభాతవార్త:



గిరిజన ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులను ఈ నెల 29,30,31తేదీల్లో ఖమ్మం జిల్లా కిన్నెరసానిలో నిర్వహిస్తున్నామని గిరిజన ఆదివాసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్‌లోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో ఆదివాసి గిరిజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిల్లో ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, గిరిజన సామాజిక చైతన్య వేధిక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ కార్యదర్శి హరినాయక్, గుగ్గిళ్ళ పీరయ్య, పిల్లి సుధాకర్, ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, లింగాల వీరభద్రంగౌడ్, రాజేందర్‌గౌడ్, లకావత్ పద్మ, చెన్నూరి విజయలక్ష్మి, భూక్య విజయ, తేజావత్ శంకర్, గాడిపెల్లి వెంకన్న, కొత్త యుగందర్‌రెడ్డి, నరేష్, బోడ లక్ష్మణ్, సంపంగి రాంచంద్రు, బోడ రాము తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

మరిపెడ,మే17,ప్రభాతవార్త:




ఉపాధ్యక్షులు షేక్ యాకు పాషా

వరంగల్‌లోని ఇస్లామియా కాలేజి గ్రౌండ్‌లో నేడు సాయంత్రం 6గంటలకు జరుగబోయే నూతన వక్ఫ్‌బోర్డు చట్టాని రద్దు పరుచటకై తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రెహమాన్య మసీద్, అధ్యక్షులు సయ్యద్ సర్వర్, ఉపాధ్యక్షులు ఎస్.కె యాకుబ్‌పాషాలు ముస్లిం సొదరులకు పిలుపునిచ్చారు. శనివారం వారు మాట్లాడుతూ భారీ బహిరంగ సభకు ముస్లిం సొదరులు పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ముస్లింల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వారి వెంట ముస్లిం పెద్దలు ఉన్నారు.

# అర్హుల ఎంపికలో ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు

గార్ల, మే17 ప్రభాతవార్త:
ఇంధిరమ్మ ఇండ్ల అందించడంలో అర్హులైన నిరుపేదల ఎంపిక పారదర్శకంగా వ్యవహరిస్తామని నమ్మబలికి అనర్హులను ఎంపిక చేస్తు పార్టి ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి రాష్ట్ర, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, జడ సత్యనారాయణ అన్నారు. అర్హులైన వారికే ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తు పార్టి ఆద్వర్యంలో తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల ఎదుట దర్నా కార్యక్రమం చేపట్టి తహశీల్దార్, ఎంపిడిఓ,లకు వినతి పత్రాలు అందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ప్రజాపాలన ప్రభుత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు



అందించడంలో పారదర్శకంగా వ్యవహరిస్తామని గొప్పలు చెప్పుకుంటు గత బిఆర్ఎస్ ప్రభుత్వంను తలదన్నే విధంగా ఏకపక్షంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఇంధిరమ్మ ఇండ్ల ఎంపిక పార్టి కార్యకర్తలకు కెటాయిస్తు ఇండ్లులేని అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా గ్రామసభల సమక్షంలో ఎంపిక చేయాలని, అలాకాకుండా మండలంలో అర్హుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, వీటి సమగ్రమైన విచారణ జరిపి అర్హులకే ఇండ్లు కెటాయింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు జి.సక్రు, మండల నాయకులు మట్టపల్లి వీరభద్రం, గౌని మల్లేష్, మాళోత్ మాన్యనాయక్, రాందాస్, బాబు, భావ్‌సింగ్, జాని, జ్యోతి,ఈసుబనీలా, పివైఎల్ నాయకులు కృష్ణ, బాబు, తదితరులున్నారు.

## రాజీవ్ యువవికాసం పథకంలో సిబిల్ స్కోర్ నిబంధన తొలగించాలి

గార్ల, మే17 ప్రభాతవార్త:
నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే సదుద్దెశ్యంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసంలో సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. టిజిఎస్ పార్టి ఆద్వర్యంలో శనివారం ఎంపిడిఓకు వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు నిరుద్యోగ యువతి యువకులకు సబ్సిడీపై 4లక్షలు రుణాలు అందించాలని రాజీవ్‌యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. సిబిల్ స్కోర్ ప్రతిపాదికన రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉండటం సరికాదన్నారు. ఈనిబంధన వలన 80శాతంగా ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టి నిరుద్యోగులకు అవకాశాలకు దెబ్బతీసేవిధంగా ఉందన్నారు. రాజీవ్‌యువవికాసం పథకంలో అవినీతికి తావులేకుండా ఉండాలని, రాజకీయాల జోక్యం లేకుండా పారదర్శకంగా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్య ఫూల్‌సింగ్, రున్వాల్, రాజేష్, రమేష్, శ్రీను, తదితరులున్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం

- నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...
- గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం..
- గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి...
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్ మరియు జల రవాణా వ్యవస్థలు అవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు విద్యుత్ ఉప కేంద్రాలు మరియు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం మరియు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం



జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం, సుందెల్ల మరియు కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు.

సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు మరియు ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా ఈరోజు జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవెల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారథ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచవ్యాప్తంగా మన జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# తొర్రూరు వార్త

## .రైతులు ఏలాంటి అందోళన చెందొద్దు : కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

**కొనుగోలు కేంద్రంలోని ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది**

**రైతులకు ఇబ్బందులు లేకుండా చూడండి**

*నెల్లికుదురు,మే 17, ప్రభాతవార్త*



అధికారులు అప్రమత్తంగా ఉండి,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.శనివారం మండల కేంద్రం నెల్లికుదురుతోపాటు మండలంలోని ఎర్రబెల్లిగూడెం,మదనతుర్తి వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.సందర్శనలో బాగంగా దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రిజిస్టర్లను,కాంటాలు పెట్టిన దాన్యాన్ని మిల్లులకు తరలించే విషయాన్ని పరిశీలించి,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడి గన్ని బ్యాగులు,దాన్య తడువకుండా చర్యలో బాగంగా టార్పలిన్లను అందుబాటులో ఉంచాలని,క్లస్టర్ అధికారులు,తహశీల్దార్ సంబంధిత కేంద్రాలను ఉదయం,మధ్యాహ్నం,సాయిత్రం మూడుసార్లు పరిశీలిస్తు సమస్యలు లేకుండా చూసుకోవాలని తగు సూచనలు,సలహాలు అందచేశారు.జిల్లా కలెక్టరేట్ లో దాన్యం కొనుగోల్లపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూంలో సమస్యల నివృత్తి కొరకు అదనపు అధికారి రెవిన్యు విరబ్రహ్మాచారీ అందుబాటులో ఉంటారని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి,జిల్లా ఉద్యానవన అధికారి జీనుగ మరియన్న,స్దానిక తహశీల్దార్ రాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సహకరించాలి

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన మరియు హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. జిల్లాను అభివృద్ధి పదంలో నిలిపేందుకుగాను ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కొత్తగూడెం జిల్లా అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు గాను పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నదని వాటిని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో అటవీ భూమి అధికంగా ఉందని, పర్యాటకంగా అభివృద్ధిపరిచేందుకుగాను జిల్లాలో జూ పార్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పాస్ పోర్ట్ ఆఫీస్, ముర్రేడు వాగు రిటర్నింగ్ వాల్ల నిర్మాణం, కొత్తగూడెంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద క్రీడా మైదానం జిల్లాలో 25 ఎకరాలలో ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , కేటీపీఎస్ లో ఉన్నటువంటి 24 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలని మిగతా కార్మికులకు ఐడి కార్డులు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రజలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, వాటితోపాటు జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.

# వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

- రోజుకు 2.2 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి... 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి.
- సమీక్ష సమావేశంలో చైర్మన్ ఎండీ ఎన్. బలరామ్.

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*



వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు. శనివారం (17వ తేదీ) ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు పా శ్రీ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి శ్రీ మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ శ్రీ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు సరికాదు

**మెపా రాష్ట్ర కార్యదర్శి : చిల్ల నిరంజన్ ముదిరాజ్**

*దంతాలపల్లి మే 17 ప్రభాతవార్త*



మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కించపరిచేలా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చిల్ల నిరంజన్ ముదిరాజ్ అన్నారు మండల కేంద్రంలో విలేకరుల సమస్యలు ఎలా మాట్లాడుతూ రెడ్డివా .... ముదిరాజ్ వా? చెప్పాలి అని రాజేందర్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కులాంతర వివాహాలను రాజ్యాంగం చట్టబద్ధం చేసిన విషయాన్ని తెలుసుకోవాలని హితావు పలికారు. కులం పేరుతో వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం తప్పదన్నార్దు.

# వేర్వేరు చోట్లో రెండు రోడ్డు ప్రమాదాలు

*ఇనుగుర్తి ప్రభాతవార్త మే 17*



మండలంలో రెండు చోట్ల వేర్వేరు రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటన శనివారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మండల కేంద్రం నుండి నెల్లికుదురు వైపు వెళ్తున్న ఆటో పెట్రోల్ పంపు వద్ద అదుపుతప్పి పొలాల వైపు వెళ్ళింది ఎవరికి ఎలాంటి హాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు కాగా నరసింహుల పేట మండలంలోని పెద్దనాగారం కొనుగోలు కేంద్రం నుండి కేసముద్రం మిల్లుకు వాంకుడోత్ వీరన్న ధాన్యం బస్తాలు తరలిస్తున్న ట్రాక్టర్ చిన్ననాగారం వద్ద అదుపుతప్పి మోరీలో పడిపోయింది ఈ సంఘటనలో ఎవరికి హాని జరగకపోయినా ధాన్యం బస్తాలు చెల్లాచెదురుగా పడిపోయాయి




# ఇండ్ల కేటాయింపులో అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి,.....

## సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

*గ్యంగారం మే17 ప్రభాతవార్త*

ప్రభుత్వ పథకాలలో పారదర్శకతను, ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుందని,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అవినీతి అవకతవకలను అరికట్టాలని కోరుతూ గంగారం మండల కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగాన్ని నామినల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా చేసే ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలన్నారు. ప్రజాపాలన పేరుతో అమలు చేస్తున్న పక్షపాత ఏకపక్ష విధానాలకు స్వస్తి పలకాలని,ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని కోరారు పదేళ్ళ టిఆర్ఎస్పాలన అవినీతి అక్రమాలతో సాగిందని, తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీయిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని గౌని ఐలయ్య అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ యిండ్లు యిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని, సమగ్ర ఇటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ, 3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించాడని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి, అశ్రిత పక్షపాతం చోటు చేసు కొంటున్నాయని అన్నారు. గతంలో టిఆర్ఎస్ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటం పై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేకత రావటం, కోర్టుకూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్ధతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగాజీవో నెంబర్ 12ను తీసుకొచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్దతిని కూడా పాటించకుండా ఇష్టాను సారంగా, ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు పాల్పడుతున్నదని ఆరోపించారు ఈ కార్యక్రమంలో నాయకులు బుర్క వెంకటయ్య, ప్రగతి శీల మహిళా సంఘం(శివీజూ) జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సమ్మక్క, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు యాప వెంకటయ్యలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఈసం సారయ్య,మాజీ జడ్పీటీసీ సువర్నపాక పుల్లక్క,పసునూరి రాజమల్లు,ఈసం జగ్గారావు, జోగ వెంకటయ్య, జెజ్జరి సుభద్ర, సిద్దబోయిన లక్ష్మీ ్మ, వాసం సరోజన,మొల్కం పోతక్క,పీడియస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు, రాష్ట్ర నాయకులు బోనగిరి మధు,పోలెబోయిన కిరణ్ కుమార్, గుర్రం అజయ్,మర్రి మహేశ్,పుల్లూరి సింహాద్రి, మాదారపు నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

అర్హులైన నిరుపేద కుటుంబాల వారికే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గజ్జి లింగన్న డిమాండ్ చేసారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్పార్టీ నాయకుల జోక్యం నిలివివేయాలన్నారు. ఈమేరకు శనివారం స్థానిక తహాసిల్దార్ చంద్రరాజేశ్వర్రావుకు పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తామన్న కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మాత్రం కాంగ్రెస్ కార్యకర్తల పథకంగా మార్చేసిందన్నారు. గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక చేయకుండా ఇష్టారాజ్యంగా ఇళ్ల కేటాయింపులు చేస్తున్నారని ఆరోపించారు. తొలుత ధరఖాస్తుదారులందరి పేర్లు వెల్లడించి ఎంపికను మాత్రం గుట్టుచప్పుడు కాకుండా చేసి కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్లు ఇప్పించుకుంటున్నారన్నారు. దీనిపై వెంటనే దృష్టి సారించి లబ్దిదారుల ఎంపికను అధికారులకు అప్పగించాలని, ఎలాంటి షరతులు లేకుండా పేదవారందరికి ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు అచ్చన్న, భరత్, శ్రీశైలం, వజ్జన్న, వెంకన్న, నర్సయ్య, బోసు, రజిత, సతీష్, ఆదినారాయణ, యోగి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతివాటం

*కొత్తగూడ మే 17 ప్రభాతవార్త*

మంత్రి ఇలా కాలు ఒక ముఠాగా ఏర్పడి ముఖ్యమంత్రి సహాయనిధిని సుహా చేసిన మండల కాంగ్రెస్ నాయకులని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల వైద్య ఖర్చుల నిమిత్తం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ మంజూరైన చెక్కును కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాయక ప్రజలను చూసి ప్రభుత్వం నుండి వచ్చినటువంటి చెక్కులు పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ ప్రతి పేదవానికి అందజేశామని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడున్న పాలక ప్రభుత్వంలో సీతక్క సైన్యంగా తిరుగుతున్న నాయకులు కమిషన్ల కోసం కకృతి పడుతూ పెద గిరిజనుల దగ్గర దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ప్రభుత్వ హయాంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపై మాజీ సీఎం కేసీఆర్ ఫోటో ఉండడంతో మళ్లీ ఆ చెక్కులను రీసైక్లింగ్ చేసి లబ్ధిదారులకు అందజేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరిని కోటీశ్వరులని చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని, గొప్పలు చెప్పిన సీతక్క నియోజకవర్గం లోనే ఇలాంటి అక్రమాలు చేస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. కొత్తగూడ మండలం ఏదులపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్యకు సీఎంఆర్ఎఫ్ లో 45000 మంజూరు కాగా ఆ విషయం అతనికి తెలియదు. అది గమనించిన స్థానిక కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోనాపురం గ్రామానికి చెందిన బత్తుల సోమయ్య అకౌంట్లో వేసి అతనికి రూ.5000 ఇచ్చి రూ.40 వేల రూపాయలు నాకు తెలియకుండా కొట్టేసాడని ఆరోపించాడు. ఇప్పటికైనా న్యాయం చేయకపోతే గిరిజనులతో కలిసి మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు.అదే విధంగా నాసిరకం పనులు చేసి బిల్లు దొబ్బుతున్నారని జిల్లా కలెక్టర్ కలిసి నాసిరకం పనులు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయికిరణ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ బానోత్. మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ సర్పంచ్ రమేష్ నాయక్. భూపతి తిరుపతి.అజ్మీర రవి నాయక్. సింగల్ విండో డైరెక్టర్ గజ్జి కొమరెల్లి.మండల ముఖ్య నాయకులు, గజ్జి రామన్న.దానం నారాయణ. దానం వెంకన్న. గజ్జి యాదగిరి. గుగులోత్ శ్రీను. సురేష్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

*కేసముద్రం, మే 17, ప్రభాతవార్త*

రైతులు తమ పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మాలతి కోరారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం క్రింద శనివారం కేసముద్రం రైతువేదిక భవనంలో నిర్వహించిన అవగాహన సభలో ఆమె మాట్లాడారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో వివిధ పంటల సాగు చేసే రైతులు మేలైన విత్తనాలు ఎంచుకోవాలన్నారు. వరి పంటలో నేరుగా విత్తనాలు వెదజల్లే పద్ధతి ద్వారా మంచి దిగుబడులు పొందాలన్నారు. రైతులు పురాతన మూస పద్ధతులను విడనాడి నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించి ఖర్చులను తగ్గించి మంచి దిగుబడులు పొందాలని కోరారు. తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని, అవసరమైన మేరకే మందులు పిచికారి చేయాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ఖరీదు సమయంలో తీసుకున్న రశీదులను భద్రపరచుకోవాలని సూచించారు. సాగు నీటిని ఆదా చేసుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనసరి పిఎసిఎస్ అధ్యక్షుడు మర్రి రంగారావు, ఎడిఎ శ్రీనివాసరావు, కెవికె శాస్త్రవేత్తలు రాంబాబు, క్రాంతికుమార్, ఎఓ బి వెంకన్న, జిల్లా కిసాన్సెల్ అధ్యక్షుడు తోట వెంకన్న, ఎఇఓలు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడల్లోను గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ

## బహుమతుల ప్రధానంలో మాజీ ఎంపిపి

## ముగిసిన ధనరాజ్ స్మారక జిల్లా క్రీడలు

## నర్సంపేటకు ప్రథమ, పూనుగొండ్ల ద్వితీయ స్థానాలు

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

గూడూరు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్నాయక్ ఆధ్వర్యంలో అతని తనయుడు దివంగత ధనరాజ్ స్మారకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి లక్కీ సీజనల్-2 కార్క్బాల్ క్రికెట్ క్రీడోత్సవాలు శనివారం నాటితో ముగిసాయి. గత నెల 23న గూడూరులో ఈ క్రీడోత్సవాలు ప్రారంభంకాగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70 టీములు పోటీల్లో పాల్గొన్నాయి. ఇందులో నర్సంపేట-గంగారం మండలం పూనుగొండ్ల టీములు ఫైనల్స్లో తలపడగా నర్సంపేట టీం విజేతగా నిలిచింది. పూనుగొండ్ల టీం ద్వితయ స్థానంలో నిలిచింది. కాగా గూడూరు టీం తృతీయ బహుమతి సాధించింది. ఈమేరకు శనివారం రాత్రి ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన టీములకు ట్రోఫీలతో పాటు నగదు పురస్కారం అందజేసారు. ప్రథమస్థానంలో నిలిచిన నర్సంపేట టీముకు ట్రోఫీతోపాటు రూ.30వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పూనుగొండ్ల టీముకు ట్రోఫీతో పాటు రూ.20 వేల నగదు పురస్కారాలను అందజేసారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్గా అశోక్ బహుమతి అందుకున్నాడు. ఇదిలా ఉండగా నర్సంపేటకు చెందిన రాయిడి దిశ్వంత్రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాబృందానికి రూ.5వేల విలువగల క్రికెట్ బ్యాట్, హెల్మెట్ బహుకరించారు. ఈ సంధర్భంగా మాజీ ఎంపిపి రమేష్నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సహకారంతో 24 రోజుల పాటు ఈ క్రీడోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి కూడా క్రికెట్ క్రీడల్లో ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు ఉండడం గర్వకారణమన్నారు. ఈ క్రీడోత్సవాల్లో పాల్గొన్న క్రీడాకారులందరు తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి క్రమశిక్షణగా క్రీడల నిర్వహణకు సహకరించారన్నారు. ఈ సందర్భంగా క్రీడలకు సహకరించినవారికి, ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీసెల్ రాష్ట్ర నాయకుడు ఎండి యాకుబ్పాషా, మాజీ ఎంపిటిసి నూనావత్ స్వామి, కంకటి ఉప్పలయ్య, హెచ్ శివకృష్ణ, మల్లేష్, గోపినాథ్, వీరన్న, కుమారస్వామి, రమేష్నాయక్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

## సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించడం సంతోషకరం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

*కాళేశ్వరం, మే 17, ప్రభాతవార్త*



సరస్వతి నది అంతరవాహిని అయినటువంటి త్రివేణి సంగమంలో ఘనంగా సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషమని రాష్ట్ర వ్యవసాయ, చేనేత,



జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా ఉదయం 10 గంటలకు కాళేశ్వరం చేరుకున్న మంత్రి త్రివేణి సంగమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, భూపాలపల్లి, రామగుండం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ లతో పుష్కర స్నానం ఆచరించి సరస్వతి మాతను దర్శించుకున్నారు. తదుపరి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని సరస్వతి పుష్కరాలు సందర్భంగా స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తులు సరస్వతి పుష్కరాల్లో పుణ్య స్నానాలు ఆచరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం. మొట్ట మొదటి పుష్కరాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను కూడా సరస్వతి పుష్కరాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రం లో పెద్ద ఎత్తున నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఎలాంటి ఆలస్యం



లేకుండా పనులన్నీ ఇప్పటి నుండే చేపట్టి త్వరిత గతిన పూర్తి చేసుకుని గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి స్పష్టం చేశారు. సరస్వతి. పుష్కరాలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేకంగా ప్రార్ధించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం 11 గంటలకు. మంత్రి తిరుగు ప్రయాణ మయ్యారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో, వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీఓ రవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



సరస్వతి పుష్కరాలు సందర్భంగా ఆదివారం ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. పుష్కర ఘాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ఆరోగ్య సేవలు, తాగునీరు, పారిశుద్ధం తదితర ఏర్పాట్లను సమీక్షి ంచిన కలెక్టర్, అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో శనివారం వాహనాలు రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని అలాంటి సమస్య రాకుండా పకడ్బందీగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనాలు క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణకు పోలీసు, రవాణా, దేవాలయంలో భక్తులు క్యూ పాటించుట వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం జరిపి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని సూచించారు. శనివారం భక్తులు రద్దీ పెరిగి ట్రాఫిక్ జామ్ అయిన సందర్భంగా ఆదివారం ట్రాఫిక్ సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తెల్లవారుజాము నుండే భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు వారికి. కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని స్పష్టం చేశారు.

# వెరిఫికేషన్ మరింత వేగవంతంగా జరగాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, మే 17 ప్రభాతవార్త :*



రాజీవ్ యువ వికాసపథకం దరఖాస్తు దారుల వెరిఫికేషన్ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనికి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కాగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం అన్ని మండలాల ఎంపీడీఓలతో జూమ్ మీటింగ్ ద్వారా వెరిఫికేషన్‌కి సంబందించి పలుసూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ మండలం వారీగా వచ్చిన దరఖాస్తు లను సమీక్షిస్తూ ఎంత మేరకు వెరిఫికేషన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకంకు సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా జరగాలని తెలిపారు. ఎస్సి కార్పొరేషన్ ఈడి మాధవిలత, బీసీ సంక్షేమ అధికారి రవీందర్ పాల్గొన్నారు.






# ఇంటర్మీడియెట్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:*



ఈ నెల 22నుండి 28వరకు జరుగనున్న ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారితో కలసి మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయని, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లాలో 14పరీక్ష కేంద్రాల్లో 2539మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 1594మంది రెండవ సంవత్సరం విద్యార్థులతో కలపి మొత్తం 4133మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారన్నారు. ఈ మేరకు 14 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 14మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 1అధనపు చీఫ్ సూపరింటెండెంటు, ఒక కస్టోడియన్, ఒక ప్లైయింగ్ స్క్వాడ్‌ను నియమించినట్లు తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో నిఘా నేత్రాలను సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఓషధ నిల్వలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఐఈవో మధార్, ఎస్.ఈ నరేష్, డియంహెచ్‌వో రవిరాథోడ్, రూరల్ సిఐ దేవెందర్, జిసిజిడిఓ శ్రీరాములు, తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, వినోద్, గోపికృష్ణ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తపోటు నియంత్రణకై వ్యాయామం తప్పనిసరి

*మహబూబాబాద్ టౌన్, మే17, ప్రభాతవార్త:*

రక్తపోటును నియంత్రించుకోవాలంటే ప్రతి ఒక్కరు వ్యాయామాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా రక్తపోటు తనిఖీల ప్రాముఖ్యత, ఆరోగ్యంపై రక్తపోటు ప్రభావం, నివారణ, గుర్తింపు, చికిత్స పాత్ర గురించి క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రక్తపోటు ప్రభావం వల్ల గుండెజబ్బులు, స్ట్రోక్, మూత్రపిండాల వైఫల్యానికి కారణం అవొచ్చన్నారు. ఎన్‌సిడి ప్రొగ్రాం అధికారి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రక్తపోటును నియంత్రించడానికి జీవన శైలిలో వాకింగ్, సైక్లింగ్, రన్నింగ్, యోగ చేయాలన్నారు. ఆహారంలో ఎక్కువ పోటాషియం, తక్కువ సోడియం తీసుకోవడం, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని నివారంచడం, మద్యపానానికి దూరంగా ఉండడం, దూమపానం, అధిక ఒత్తిడి తగ్గించడం, ప్రశాంతంగా నిద్రపోవడం, వెల్లుల్లి సారం సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకోవడం, కెఫిన్ తగ్గంచడం లాంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారులు డాక్టర్‌లు సుధీర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, సారంగం, విజయ్‌కుమార్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సక్కుబాయి, వెంకటేశ్వరరాజు, పురుషోత్తం, శారధ, గీత, రామకృష్ణ, స్వామి, నిలోహన, నీలిమశ్వేత, అశోక్, అరుణ్, మనోహర్, సౌమిత్, రాజ్‌కుమార్, వసంత, త్రివేణి, రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.





